# THE BOOK WAS DRENCHED

UNIVERSAL LIBRARY
OU_204922
UNIVERSAL LIBRARY

Osmania University Library

No T82 V46N Accession No T 1115

or

సంధ్యా నక్షత్రములు

ook should be returned on or before the date last marked below

శ్రీరస్తు.

# నందుని చరిత్రము

## భక్తిరస నాటకము.

వేదము వేంకటాచలయ్యగారిచేఁ
ప్రణీతము.

చెన్నపురి.

వావిళ్ల. రామస్వామిశాస్త్రులు అండ్ సన్స్ వారిచేఁ
ప్రకటితము.

1928

[illegible]కలితము]　　　　[వెల 12 అణాలు

శ్రీరస్తు, శుభమస్తు.
అవిఘ్నమస్తు.

శా. శ్రీరంజిల్లు నిజార్ధభాగమున గౌరీదేవియున్ ఫాలదృ
గ్ఘోరావిర్భవవహ్నిన్ స్వకాంతియుఁ ద్రివేణీసంగవిభ్రాంతి నెం
తేరాణింప ముముక్షు లుత్కటమదాస్తంగోల్వఁ జెల్వొందు స
ద్గౌరాస్యుం డగుఁ దల్లయంబళుండు మిమ్ముం జేయు దీర్ఘాయుఁడన్.

మ. అతినైష్ఠ్యంబున నిష్ఠుఁడున్ జగతియు వేదాంతైకసంచారి స
త్కృతగుం డానతుండు ధీరుఁడున్ బుధజయుం డార్యాతపశ్శ్రీయుఁడం
చితమౌ నాకృతి నొప్పువాఁడున్ మునిమనశ్శ్రీరూపి యై యొప్పి య
ద్భుత నాట్యంబును సల్పు శంభుఁ డొసఁగున్ భద్రంబు లశ్రాంతమున్

మ. "ఒకసూర్యుండు సమస్తజీవులకుఁ దా నొక్కొక్కఁడై తోఁచు పో
లిక నేదేవుఁడు సర్వకాలము మహాలీలన్ నిజోత్పన్న జ
న్యకదంబంబుల హృత్సరోరుహము లన్నానావిధానూనరూ
పకుఁడై యొప్పుచునుండు" నట్టిహరు నేఁ బ్రార్థింతు శుద్ధుండనై.

# నాటకపాత్రములు.

| | |
|---|---|
| నందుఁడు | శివభక్తుఁడు |
| బ్రాహ్మణ మిరాశీదారుఁడు | |
| కృష్ణమ్మ | మిరాశీదారుని భార్య |
| శంకరుఁడు | మిరాశీదారుని సేవకుఁడు |
| సుబ్బలక్ష్మమ్మ | పురోహితభార్య |
| తిరువేంగడతాన్ | ఒక సాతాని |

సెట్టి, దీక్షితులు, ముత్తైదువలు, తొత్తస్త్ర, మాలలు మొదలగువారు.

స్థలము.—ప్రాయికముగ ఆదనూరున చిదంబరమున.

This drama should not be staged without my written permission.

లిఖితపూర్వకముగు నాయుత్తరువు లేక యీనాటకము నెవరును బ్రదర్శింపఁగూడదు.

వేదము లక్ష్మీనారాయణశాస్త్రి,
2 భద్రయ్యతోటసందు,
పార్కుటౌన్, మద్రాసు.

శ్రీరస్తు.

అవిఘ్నమస్తు.

# నందునిచరిత్రము.

శ్లో. "కల్యాణం వో విధత్తాం కరటమదధునీలోలకల్లోలమాలా
ఖేలల్లోలంబకోలాహలముఖరితదిక్చక్రవాళాంతరాళం
ప్రత్నం వేదండరత్నం సతతపరిచలత్కర్ణతాళప్రరోహాత్
వాతాంకూరాజిఘ్క్షుగ్ధాధరవివృతఫణాశృంగభూషా భుజఙ్గమ్."

---

## ప్రథమాంకము — ప్రథమరంగము.

[ఆదనూరియగ్రహారమునకు వెలుపలి ప్రదేశము. నందుఁడు పాడుచు ప్రవేశించును.]

హుసేనిరాగము. రూపకతాళము.

నందుఁడు:—

భక్తిఁజేయుచున్న మఱి, ముక్తి నొందనగుఁగా॥ భక్తి॥
వ్యక్తుఁడై తా నిందునందు, నెందు నిండియుండు నని, యా
సక్తితో నాపరమేశుని, ననుదినము మనమునఁ గొని॥ భక్తి॥
మచ్చరమదమోహములఁ, ముచ్చులఁ దునుమాడి
చచ్చుడగుఁ బుట్టువుపై, నిచ్చను విడనాడి

ఒచ్చెము లేనట్టి మానసంబుతోడఁ గూడి
మచ్చికతో వేంకటార్యసుతుని గొనియాడి
హే చ్చగునానంద మన, సచ్చిదానందమె యని
హరునే, పురహరునే-గంగాధరునే పరాత్పరునే పాడి(వేడి) భక్తి|

ఇన్ని దినంబులుగ, నీచపుఁ బుట్టుకవాఁడ నగు నా కెట్లు ఆపరమేశ్వరుని భక్తియు దర్శనమును లభించునా యని చింతించుచుంటిని. నేఁటి కాచింత తీరినది. ఈశ్వరునకు ఒకఁ డెక్కువయు నొకఁడు తక్కువయును లేదు. పూర్వజన్మమందలి పుణ్యపాపవిశేషములంబట్టి వివిధములైన పుట్టుకలు కలుగుచున్నవిగాని వేఱు గాదు. ఈజాతిభేదము లెల్లను పుట్టిన యనంతరము కలుగువ్యవస్థలు. ఆపరమేశ్వరు నెవఁడుగాని కొలువవచ్చును. అట్లు కొలుచుట కెన్నిమార్గములుండినను భక్తిమార్గమే సులభము, ముఖ్యము. భక్తిచే నన్నిటిని సాధింపవచ్చును. భక్తియే మోక్షమునకు మూలము. అదియే జీవునకు ముక్తి. కనుక నా సిద్ధాంతము ఆపరమశివుని, ఆ నటనసభేశుని, ఆచిదంబరమూర్తిని భక్తితోఁ బూజించుచుండుటయే.

బహుదినములుగ నాకు శివపరమేశ్వరునిఁ జూడవలయునను కుతూహలము గలదు. నేఁడు ఆ యుత్సాహము మఱింత యెక్కువగ నున్నది. సమీపమున నుండుటచేత ఱపే తిరుప్పంగూరీశుని దర్శించి వచ్చెదను. చిదంబరము పోయివచ్చుటకు దినములు పట్టును. నాప్రభువులు నన్ను వదలరు. దాస్యవృత్తి

నుండుటచేత వారికి తెలుపకగాని వారి సెలవులేక గాని పోరాదు. కావున ముందుగా ఱేపు నాపనులన్నియు ముగించుకొని, అన్నట్లు తిరుప్పుంగూరికే పోయెదను. ఆవల నతని వేడికొని చిదంబరము వెళ్లెదను. ఱేపే వెళ్లెదను.

అదిగో మా కులమువారు నన్నే కాంబోలు వెదకుచు వచ్చుచున్నారు. నేను శ్రీ శివపరమాత్ముని కీర్తనముచేయుట వీరికి ఇష్టములేదు. మాల లాదేవుని, ఆ దేవదేవుని తలవంగూడదంట, బాపలదైవమంట; తలంచినం జంపునంట. వీరికేలకో యీపిచ్చి. క్షుద్రదేవతలను కొనియాడవలయునంట. అట్లు చేయకున్న కీడు గల్గునంట! వారిపుడు రాంగనే నేంటికథను వారికిం దెలిపి, బోధించి, వారినింగూడ నాతోడ తిరుప్పూంగూరికి కొనిపోవుటకు ప్రయత్నించెద.

[శెందిరిగాడు, ఈరిగాడు, పోలన్న, నారిప్ప, శిద్దులు ప్రవేశింతురు]

శెందిరిగాడు.—నందా! శిక్కులివా, నిగ్గాను మేము యీడాణ్ణో యెదకుతున్నామే!

ఈరిగాడు.—ఈ బాపనోల్ల అగ్గురారంకాడ నీకేంయింరా పని? సూస్తే కోపంశేస్కుంటారే.

పోలన్న.—అణ్ణే యీమ్ముకోరంద్రా! అగ్గురారందాటి, అడగాల్సిందేమో అడగదాం.

నారప్ప.—నందా! రా, రా, యీడుండొద్దు. బాపనయ్యావోళ్లు సూస్తే కోపంశేస్కుంటారు.

నందు.— మంచిది.

[అందఱు కొంతదూరము వెళ్లుదురు.]

శెంది.— ఒరే నందా! నీకేం మతిపోయిందంట్రా, యీలా రోజూ రాత్రిల్లు యింటికాడుండక యెల్తుంటావే?

ఈరి.— యెల్లడం మాట్టుణ్ణిగాని, అగ్గురారంలోకి యెత్తే యేమనుకొన్నావురా? బాపనోళ్లు యిడిశిపెడ్తారనా?

పోలు.— కాదుండోశ్! నందయ్యా! నువ్వు ఇటీయల కొన్నాళ్లనుంచి సక్కంగుండ్లేదే. నీకేం మతితప్పిందా? మడిసా యెల్తావు గాని ఏమైన పని శేస్తావా? అట్టె కూకుంటావ్; ఏంటో తలుచుకుంటావ్; కూస్తావ్; ఏడస్తావ్; పడతావ్; పొల్లుతావే. అయ్యంతా ఏంట్రా?

నార.— ఉండోశ్! ఊర్కే రోజూ అడ్గటమూ, ఆడేందో శెప్పటముగానే ఉండాదిగాని, ఆణ్ణి సక్కపడ్శే దారి సూడండి. ఆనికి యేమో యెట్టో, అది అప్పుడప్పుడు పుడతానే వుంటది.

శిద్ధ.— కాదురా, మనమెన్నిసార్లడిగినా ఆ డేంటో శివశివ పరమేశెరా, నటరాజమూర్తి, శిదంబరం, అరగర అంటుండాడేగాని సక్కంగాబదులు శెప్పడే. ఆయివరం అడగండి. అదేం దయ్యమూ బూతమూ యాడ సోకిందో కనుక్కోంటేగా?

శెంది.— ఏయిరా నందా! అదేంటి ఆ అరగరాను అరకలును? శివశివేంటి, శివాలాడడం యేంటి?

నందు.— అన్నలారా ! మీకు ఒక విశేషము చెప్పెదను. ఈ లోకములో జనులు పుట్టుటయును, కొన్నాళ్లకు చచ్చుటయును చూచియున్నారు గదా ?

కెంచి.— ఔను.

నందు.— కొందఱు భాగ్యవంతులుగను, కొందఱు చాల పేదలుగను, కొందఱు యజమానులుగను, కొందఱు నౌకరులుగను ఉండుటనుగూడఁ జూచియున్నారుగదా ?

అందఱు.— ఔఔ సూశుండాము.

నందు.— ఎక్కువజాతి యనియు, తక్కువజాతి యనియు, బాప లనియు, మాల లనియు, బాపలయగ్రహారములోనికిఁగాని, వారి దగ్గఱకుఁగాని మనము పోఁగూడ దనియు తెలియునుగదా ?

కెంచి.— ఔను. తెల్సుగాని యిన్నిమాట లేంటికిరా? మేము డగతాంవుంటే, నువ్వేంటేంటో కతలు శెప్తావే. అడ్గే దానికి సక్కంగా బదులు శెప్తావా లేదా ?

నందు.— అవసరపడవలదు. అదే చెప్పఁబోయెదను.

అందఱు.— అయితే శెప్పు శెప్పు.

నందు.— ఇట్టి భేదములు లేక అందఱును ఒక్కటేతీరున ఉండఁగలచోటు ఒకటి కలదు. అది చేరుటకు —

నాదనామక్రియ, మాయామాళవము - రూపకతాళము.

శివలోకనాథునిఁ గని - సేవింత మిఁక రారోరయ్యా
భవభయములఁ దీర్చి (మన) తన - సేవగలుగఁజేయు నెపుడు॥ శి॥
సతముగా దీ సుఖము - గతము నెంచి యెంచి చూడు

హితమా నెందమావుల - గతి యేమా ననుచు నెంచి॥ శి॥
ఆశాంబుధిఁ గూలి పర - మేశుఁ గొలుచు తలఁపు మాని
పాశధరునిదండము లవ - లేశ మంచు నెంచితి మిఁక॥ శి॥
మానవ జన్మ మొదవెఁ - అను - మాన మేల నతనిఁ గొలువ
మానుగ మన మచటి కేగి - మానసం బానంద మొంద॥ శి॥

అన్నలారా! ప్రతిరోజును మనము పొట్టపోసికొనుటకై చేయుపనులు ముగియఁగనే, కొంచెము సేపైనను ఆశివపరమాత్మను మనసులో తలఁచుచు పాడుచుండవలెను. అట్లు చేసిన—మనము ఏకాలమున చేసిన పాపమునకో యిప్పుడీమాలపుట్టుక పుట్టినాముగదా? ఇది లేక—మంచి పుట్టుక కలుగఁగలదు మనకు; లేక, యీశ్వరుని సన్నిధానముననే యుండవలె ననిన నుండఁగలము; కావున మనమందఱము నాయీశ్వరుని భజనచేయుచు, ఆయన దర్శనమునకు తిరుప్పంగూరకిని, పిమ్మట చిదంబరమునకును పోవుదము. కనుక నేఁటిమొదలు, మనమా దేవుని భజనకు ఆరంభింతము రండు.

పోలం.— ఉండోశ్! యీడెట్టే మనవాడవారిలో కొందరితో అడుగడుక్కు సెప్తుండాడు. అదేపాటి నిజమో తెలవకుండాది.

ఈరి.— తెలిశేదేం, గిలిశేదేం. ఆడుసెప్పేది బాపనోళ్లు శేశేపనే? మనం మాలోళ్లమే. మనం శేస్తే పాపం గాదంట్రా?

నందు.— అట్లనరాదు. మీ కీవిషయము కొన్నాళ్లయిన వెనుక చక్కఁగా తెలియఁగలదు. ఎన్నియో హింసలు చేసి

జీవించుచుండిన బోయవాఁడొకఁడు ఇట్టిదని యెఱుఁగక ఆశివపరమేశ్వరునిపూజించి, పుణ్యలోకమునకుఁ బోయెనఁట.

పోలు.— ఓరాపో, ఇదేం పున్నెంరా! యీడన్నా తేరు, తిర్నాల్లుండి సూస్తే పున్నెంగాని; కాకుంటే ఏరు గట్టుకో నెల్దాం రండ్రా.

నందు.— అచటను తేరుకద్దు తిరునాళ్లుకద్దు రండి పోవుదము.

ఈరి.— మరేంట్రా! యీపేటలో కులంలో లేనియంతా మొర్రోన్నాగు చెప్తుంటే నిల్చుకొని యింటారా? తెలియిమాలినోళ్లు.

శెంది.— కాదుండ్రోయ్, వాడింగా ఏం శేంటి చెప్తాండో యిందాం.

శిద్ద.— ఓరేయ్ మెట్టి యెయ్యదాలు, అందుట్లో యిదోటి. కాదంట్రా నందయ్యా?

నారి.— కాకేంట్రా; శిదంబరమంట, తేరంట, తిరునాల్లంట; మాలోల్లమే, మన మాడికెల్లొచ్చునటా? మరోపారనబోకు; సచ్చిపోదుం.

నందు.— మీరాగ్రహచార మింకను ఎన్ని జన్మములో ఈనీచ జన్మము? ఏమో కొంచెము పుణ్యముచేసి మనుష్య జన్మమెత్తినారము. ఇప్పుడైనను కొంచెము తెలిసి, దేవుని కొలిచినఁగదా కడకు మనకు పుట్టుకయిన మంచిదిగ నుండును?

ఈరి.— బలే పుట్టక సూశాడ్రా యీడు!

పోలు.— నూవు ముందే పుట్టక పుట్టినావురా?

ఎల్లు.— ఆఁ ఏదో గాడిదపుట్టక పోరా పో; కాకుంటే మాటినడంటారి? కాదంటారి నందా?

శెంది.— మరి ఆడేంటో శేస్తాడే అదియింటే నాకు కొంచెం సందేగంగానే ఉండది. ఓటి రో న్నాల్లు ఆడు శెప్పేలాగు శేస్తామంట్రా? ఏఁటి మనం శెడ్డాది.

ఈరి.— ఈడుకూడా శేరాన్రోయ్!

శెంది.— నూవేమంటావ్ మామా?

పోలు.— కానీ, ఆలాగే శేస్తాం.

ఈరి.— సరే, మరి దాసరాయనతో శెప్పి యెలేయిస్తాంగానిండి.

శెంది.— ఎలేంట్రా? ఎలిని గిలిని. రండ్రా మనమొందరో శేరుదాం. కులముసు గిలముసుకూడ. ఎన్నాల్లయిన యా యానకులమే.

పోలు.— ఓ రోత్రా శేశేవోల్లు, ఓ తట్టుణ్ణాండి.

ఎల్లు.— మరి, బోడిగాడు, పోలుగాడు, పొట్టోడు, కోశిగాడు, కోడిగాడు, శింగడు, శిక్కడు, శిన్నోడు, నూవు, మామాను, నేనును.

శెంది.— అంతా ఎందర్రా?

ఎల్లు.— పదిమందిన్ని ఇంగోడున్ను.

పోలు.— మనమంతా ఒక్కట్టు. నందయ్యా, రావోయ్ ఎల్లాం. మనమందరొక్కట్టు. నూవు మాకు పెద్ద. మమ్మేడికి రమ్మంటావో వొస్తాం. ఏమి శెయ్యమంటావో శేస్తాం.

పారి.— సరి యింగ మనోల్లంతా రండోయ్? దాసరయ్యా తో శెప్పి కట్టు శేయిస్తేనేగాని యిదో పోయినం గాదు; రంజెల్దాం.

ఈరి.— సరెల్దాం, రండి.

(అందఱు వెళ్లిపోవుదురు.)

నందు.— మీరందఱు నేను చెప్పినట్లు చేయుఁడు.

శెంది.— సరి.

నందు.— విభూతి పూసికొనుఁడు.

[అందఱు నట్లుచేయుదురు.]

నందు.— శివశివ అనుఁడు.

అందఱు— శివశివశివశివశివశివ.

పోలు.— మన మొట్టుండాంరా? బాపనయ్యా ల్లాగుండ్లా? సూడండ్రా ?

శెంది.— ఔరం దంజెం లేదుగాని, బాపనోల్లమే.

పోలు.— ఒక్కదంజె మేంట్రా! ఎర్రంగా గూడుండొద్దంట్రా? ఆనకి మాట్టాడ్దాంగాని, నందయ్య శెప్పేలా గినండి.

అందఱు.— అట్టే.

(అందఱు నందుని వెంబడింతురు.)

నందు.— మనమందఱము ఉదయములోఁగా తిరుప్పంగూరికి పోవలెను. తెలిసినదా? ఉత్తచేతులతో పోరాదే.

పోల.— మ రేలాగా ?

శెంది.— తోలు, వారు ఉండది; గోరోచనం ఉండది. కానిం డోయ్.

ఎల్లు.— మాలాడలో అంతకన్న యింగే ముండాదోయ్. తోలూ వారూ నగారా డమాయ్‌లకుపనికొస్తాయ్ పదండి.

శెంది.— మామ మాత్రం మన్లో శేర్తె బాగుండేదిరా; గాగా మాట్లాడేవోడు.

పోల.— ఈడికేమో కొంచం బయ మేస్తుండదిరా.

శెంది.— బయ్యాం గాదురా. నోరు గల్లోడు గాదంట్రా?

పోల.— మనకు లేదంట్రా నోరు.

ఎల్లు.— మరి ఇళ్లకాడి కెల్లి అందరున్నూ ఏదెన్నా రొవ్వాంత ఎత్కెల్దాం, కూడ్లో సంగటోరి దార్లోకి.

పోల.— అయితే యిపుడే యేంట్రా.

ఎల్లు.— మరి ఆరితే గంజి పాత గాతది. బిర్రీన గానిండి పైవాళ్లొచ్చేలోగా.

అందఱు.— సరి అంద రెల్దాం కానిండి.

[నందునితో అందఱును పాడుచు వెళ్లుదురు.]

## ప్రథమాంకము - ద్వితీయరంగము.

స్థలము : మాలవాడలో నొకచెట్టుక్రింద.

(అంతట బోడన్న, చెంగడు, శెవులోడు, నాగన్న మాటలాడుచు ప్రవేశింతురు.)

బోడన్న.— అదేం మామ ఓతీరు గుండావ్ ఉసార్లేక.

చెంగడు.— ఉసా రేంటిరా! ఉసారును, గిసారును. మాపిల్లోడు

నందుకుండాడే ఆడి సమాశారం యేం బాగుండ్లే. రేపూ మాపూ నాకదే దిగులు యిశారంగుండది. ఎంత శెప్పినా యినడు. నాకే దొచ్చినా గండాలే.

బోడి.— నీకేం పోనీరాదు అణ్ణి ఆడిదోవనే. యెన్నాళ్లైనా యింటేసరే; పట్టుపట్టి, పెడదార్లో పొయ్యేవోల్లకు యెవరేం శెప్పేది? ఆడుయేరే వుండాడుగా?

చెంగ.— అట్టుం డేంగు కౌతదా బోడన్న. అబ్బ సచ్చినా కాణ్ణుంచి నాయప్పశెల్లె పిల్లోణ్ణ నాయింటిలోనే సాకింది. అణ్ణమాబిడ్డగా సూస్తుణ్ణాం. మల్లా నేను పెళ్లి శేస్కోకుండా వుంటే ఆల్లంతా నాయింట్లోనే ఉండేవోల్లు. ఆ డాడే యీయాటలంతా నేను సాగనీను. ఆడు గాకపోయినా నాయప్పశెల్లుండదే దాన్ని సూస్తే నాకు జాలేస్తది. పొయ్యేవోడు వచ్చేవోడు అందరు ఓమాటంటుంటే!

బోడి.— ఆఁ అద్గది. నామాత్తరం మల్లా పెళ్లిశేస్కోకుండా వుంటేబాగుండేదే. ఉఁ ఇంగేఁ అయినాదాన్కి. ఆఁ మరి సాలని కొడవకు నంగుడూ ఇంగోరోరో అందురూ శేరి తిరుప్పంగూ రెక్కల్లారంట్నే, అదేంటా సమాశారం?

చెంగ.— అదే నాకు మరింతా దిగులు. సచ్చేకాలాన్కి ముశిలిదాన్కి మరీ యేడ్పు. ఈడ గాకుంటే అందరు తెల్సినోల్లు; మొర్రెట్టొకంటె పోనీ యనేవోల్లు.

ఇంగా ఆడ ఓర్రైన, మాలోడి కీడేంట్రా పని అని నాల్గు సల్లిస్తే యింగేంగతి?

బోడి— మరి ఆడు యెల్లడం కాక సెందిరిగాడు, చంద్రోడు, ఇంగా ఓరోరోపద్కొండుమందిని తీస్కెల్లాడంట్నే నేను ఊళ్లోలేను. సంతకెల్లుంటే నాకేం తెలవలేదు ఆళ్లందరూ యీడి మాటెట్టా యిన్నారోయ్ తెలి యిలేనివాల్లు?

చెంగ.— ఎట్టిన్నారో! ఇదేం ఓనాటిమాటా ఓనాటికాతా? శానాళ్లుగ జరుగుతుండదేగాని. రోజూ రాత్తిరి జాముపొద్దు కల్లా యెల్తుంటే యాణ్ణో కన్నేశం జాపుగామాల్నని అనుకొంటున్నాం. ఆడ బాపన యీదులో అదేంటో కతలు యింటావొచ్చి ఆళ్లో ఆడే ఏంటేంటో పిచ్చోన్నాగ అరుపులు, ఆటలు, ఏడ్పులు, తందనపదాలు. అట్టెట్టుంతా శేసింది. పిల్లా గాదు కన్నాగాదు. ఎప్పుడూ కులంలోలేని యీ వెఱ్ఱి కుదిరింది; పాడైపోయినాడు.

బోడి.— తా సెడ్డ కోతి వానమెల్లా సెరిశిందంట. ఆడు పోవటంగాక, యీళ్లనీ పిలుసుకోపోవటమేంటో? ఆళ్లింటోళ్లు నీమీాదా ఆముశిలిదానిమీాదా పడి మొత్తొక్కవటమేంటో? అంతా యిపరీతంగుండాది.

(శిద్దుగాడు ప్రవేశించును.)

శిద్దు.— ఏంటోయ్ యింటికాడికెల్లి మీారు లేదంటే యీడొచ్చినా, మరి సమాశార మేంటో తెల్పిందా.

చెంగ.— యీడిదో కడుపుమంట సాల్నందుకు. ఏంట్రా?

శిద్దు.— మరి నేను పోయిన సుక్కురారంనాడు, మా అయ్యావోరు ఉండాడ్లే ఆయన అత్తగారింటికి వొడ్లు తోల్కా పొమ్మంటే పోయినాను. పోయినానా, మరి ఆ రేత్తిరే నేను బయలు దేరివొస్తే తెలవదుగాని అయ్యావోర్లు కారిత్కాలిస్తాం తీస్కెల్లమంటే ఉణ్ణాను. ఉణ్ణానా, ఆరాత్రి జాముపొద్దుకు వూరంతా ఓపెద్దగోల పుట్టింది. యేంటిరా అని సూస్తుగదా! ఆదనూపంట, ఓ మాలకుర్రోడు కొంతామంది మాలోల్లతో కూడ ఆడికొచ్చి, గుడికాడి కెల్లి తేరుకాణ్ణే ఏంటేంటో ఎగరతా పాడతాఉండాడనీ, ఓరు శెప్పినా ఎల్లడనీ, గుడంతా సుట్టొచ్చాడంటనీ బాపనోల్లంతా ఏకంగా వచ్చేతల్కి ఇంతలో యెల్లిపోగునాడంటనీ శెప్పినారు.

చెంగ.— మరి నూ సూశావా ఆణ్ణి.

శిద్దు.— యెల్లి సూస్తాపంటుణ్ణా గాని, ఆతల్కే అయ్యావోర్లు బండి కట్టమని తొందరెట్టినారు.

(శెవులోడు ప్రవేశించును)

శెవు.— ఏంటోయ్, శెంగన్నా! యిన్నావా మరి, సందాయ సమాశారం?

బోడి.— ఏఁ యిఁరో నూ వెప్పు డొచ్చావురోవ్.

శెవు.— ఇద్గో వొస్తావుండా.

శిద్దు.— మీవోల్లంత వొచ్చేశినా రంటోయ్?

శెవు.— అందరం ఒచ్చేశినాం.

శిద్దు.— మరి సందాయ సమాశార మేంటి?

శెవు.— మావోల్లంతా మరీదార్లో తిగుప్పుంగూళ్లో మాపిల్లా దాని మేనత్తుండాదనీ సూశెల్లా ల్నని శెప్పితే, రాత్రి ఆడున్నాము. తెల్లారిజామున కాలసాయ మెల్తుంటే, ఆడేంటో కొత్తిగా ఓ గుంటున్నోంది. మరి నేపూరి కెల్నాగో జవుపల్లేదే అప్పుడే వొన్నా ల్లకల్లా యట్టొచ్చిం దని అడిగేతల్కి, మరి ఆద నూక్నుండి ఓ మాలో వొచ్చినాడు, ఆను తొవ్వొం చా డన్నారు.

చెంగ.— మాలో డేంటి, గుంటతోవ్వడ మేంట్రా ?

శెవు.— మరి ఆళ్లన్నా మాట. ఓ నాటి రాత్తిరి పదకుండు మంది వొచ్చారంట. వొచ్చి, వూరంతా ఆడతా పాడతా తేరుకాణ్ణొంచి ఆరఠాటాలు శేస్తా గుడంతా తిరుగుతున్నారంట.

చెంగ.— ఓరూ ఆల్లె యేను ల్లే దంట్రా?

శెవు.— అసటనూ, ఆ వూరోల్లంతా ఏకంగా ఆడెవడో మంతరగాడో, దేవుడో, అంటుండారు. మరింగా యినేసం ఏంటంటే, అది బాపనోల్లగుడా? అందుల్లో ఏటా లోపల ఓ దేవుడుండా డంట. ఆ దేవుడి మొగిదాల ఓ యెద్దుండాదంట.

శెంగ.— దేవుడేం కాపెట్టాక నొస్తాడా మున్నడాన్కి, ఎద్దేట్కి?

శెవు.— కాదురా. ఆ దేవుడి వాగనం అంటా అది. నల్ల రాయితో శెశి ఆ డుండాదంటా. తెల్లారి గుడికెల్లి సూస్తే ఆయెద్దుండదే అది ఓపక్క కొరి

గుండాదంట. ఊరంతాగోలే. అందరు ముక్కు మీద శెయ్యేట్కొన్నేవోళ్లె.

చెంగ.— ఆ మాలో డోరంట?

శెవు.— ఓరా? మన నందయ్యనంట. ఆపూరోళ్లంతా, శెప్ప నానివోడు గుంట యెత్తితే నీళ్లుముట్టరాదు అని కొందరూను, కాలంశెడుతుండా దని కొందరూను, గుడికేంటో శెయ్యాల్నని కొందరూను, ఇట్టంతా అనుకుంటుండారు. సూస్తాం అంటా అంతా యెల్లి సూశినా.

శిద్ద.— నాయాల, అంతాసూట్టం ఏంటిరా? నిన్నుగుడి సూణ్ణిచ్చారంట్రా?

శెవు.— తేరుకాడి కెళ్లి అడ్డైతల్కి అందరు అడ్గో సూడు ఎద్దు ఒరిగుండాది ఒరిగుండా దంటన్నారు.

శిద్ద.— వాళ్లంటే నువ్వు ఆళ్ల శెయిసూపుసుశావా?

శెవు.— మరి పోనీగాని, బావా! నంద యొచ్చాడా?

చెంగ.— తెల్లేదు. నేనొచ్చే తల్కి యింటికాల్లేదు. ముశిల్ది మాత్తరం యేడుస్తుండింది.

(శికృష్ణ ప్రవేశించును.)

శికృ.— మామా? మామా? నందయ్యొచ్చేశినాడు. మరి అందుకు వొచ్చేశినాడు. మొకంలో ఒళ్లంతా తెల్లంగా పూసాకని, మెళ్లో ఏంటో కావసయ్యవో వేస్కొంటారే అట్టాటి దండ లేస్కొని ఆడతా పాడతా ఎగరతా వొచ్చి యింటికాడి కెళ్లాడు.

చెంగ.— మర్రైతే మీరందరు రండిరా. ఆణ్ణి సూశి నాల్గూ పెడదాం.

శిద్దు.— ఆణ్ణి యీాడికే పిలిపిస్తే రచ్చ కాడికి.

శిక్క.— కాదుకాదు. ఆమండేతీరు యీాడికొొస్తాడో రాడో. మనమే మెల్దాం రండి.

శిద్దు.— ఇంగో టుండదోయ్ ; ఇంతటితో పోలేదు. మల్లా అదేంటో శిదంబర మెల్లాలె నంటుండాడు.

శిక్క.— అయంతా కాదుగాని, మిట్టమీాద తాత య్యుండాడే ఆయన మనకులం పెద్ద. అన్నీ తెలిశినోడు. గడ్డాం తల అంతా నరిశిన ముశిలాయన. ఆయన్ని యెంటపెట్కొని యెల్లి నందుణ్ణి కదిలించి బుద్ది శెప్పిస్తాం.

శిద్దు.— ఆఁ ఆగ్గది అగ్గది, బాగుండాది అట్టే శేస్తాం. అందరును రండర్రా మెల్గాం.

[అందఱును నిష్క్రమింతురు.]

శ్రీ

# ప్రథమాంకము—తృతీయరంగము.

---

స్థలము : మాలవాడ.

[నందుఁడును, అతని యనుచరులును ప్రవేశింతురు.]

శంకరాభరణరాగము - మిశ్ర చాపుతాళము.

నందుఁడు:—

రేపే నే నేగక యుందునా - నేఁ
బాపకూటపుబొందిస్థందునా- రేపేనే॥
రేపు మాపును రిత్తగందునా రేపేనే॥
దాపౌ యమున కోడియుందునా రేపేనే॥
అపరమేశుఁ జూడక యుందునా॥

శెంది.— నందయ్యా! మనమంతా ఊరికొచ్చి యింగా ఒక గడియకూడా కాలేదే. అప్పుడే మల్లా యేంటోయ్ రేపటికేగతా రేపటికేగతా అంటుండావు. ఈడ మనోళ్లు అల్లరంతా కొంచం అణిగితే ఆనక సూసుకుందా ముండోయ్, అవసరపడాకు.

నంద.— ఆహా, అన్నలారా! మనము కడతేరవలయు ననిన ఆదేవదేవుని చూడకుండరాదు. కాన మీరును ఆలస్యముచేయక రేపటికే వీలు కలిగించుకొని పోవుటకు సిద్ధపడుఁడు.

పోల.— నందా? మామాటినను. ఊర్కె పిల్లాట్లాడాకు. అంతా నూపోయిందే పోకలా? రోణ్ణాళ్లుండోయ్ అల్లరంతా అణిగేదాకా అంటే ఊర్కె మెగురుతుండావ్? తాలోశ్ తాలు, శెప్పినట్టు తిరుప్పాంగూరి కెల్లొచ్చుండ్లా? పోదాం పద. ఈడ యింటికాడ అందర్నట్టే యిడిశేశి పోపటమే గింజలు పుల్లలు నూస్కోక?

నందు.— మీరా కిన్ని దినములుగ చెప్పియు తెలియకున్నందులకు నేను చాల చింతించెదను. ఏదైననొక కార్యము పూనుకొన్న, వెంటనే, అది ముగియుటకు ఆలోచించుచుండవలయునే గాని, నేఁడు గాదు రేపు అన్న నేఁడు రేపౌనా? మన ఆయుష్కాలము నీటిమీఁది బుగ్గవంటిది; క్షణప్రాయము. అనుకూలించిన సమయమందు ఆదుకొనవలయునే గాని ఆలస్యము చేయరాదు. ఇపుడో యిక క్షణముననో మన యంత్యము. కనుక నామాటవిని నాతోడ భజనచేయుఁడు. రేపు బయలుదేర సిద్ధము కండు.

రాగము : కేదారగౌళ - తాళము, ఆది.

ఆనంద మున్నదఁట
మనమందఱు వెడలుద మానంద||
అందఱును కొనియాడెడిచిదంబర
నాథుపాదసేవఁ జేసిన ఆనంద||

పోలు.— అయితే నువ్వేంటోయ్ శెప్పేది?

నందు.— తిల్లయంబలమును చూడ రమ్మనెదను.

అందఱు.— కల్లమాట మేము వినకుంటాము.

నంద.— శంకరా శంకరా యనుమనెదను.

అందఱు.— ఇంకా రా మింకా రా మని యంటాము.

నందు.— మాలజన్మ మింక లేకపోవుఁగదా?

అందఱు.— మాలో నీవు చెడఁబుట్టితివిగదా?

నందు.— శంకరదేవుని దర్శింతము రండు.

అందఱు.— అంకాళమ్మను గొల్తువుగా నుండు.

నందు.— అయ్యో! యీవంకరమాట లేల? మీకు మంచి దారియే గదా చెప్పుచున్నాను.

శెంబి.— మంచిదారియో కంచెదారియో, ఇదెరకొచ్చిండాం మేము, సాలు. మాయాలుబిడ్డల్ను యీడ పారనూకి మేము రాము. మేము లేకుంటే మావుసురు కేడుస్తుంటారు.

నందు.— ఎక్కడి ఆలు, ఎక్కడి బిడ్డ? మీదారికి వారేమైన నడ్డమైరా? తోడురా? ఇప్పుడు మీసంపాద్యము పాలు పంచుకొనువారు జేపు యమునియొద్ద భాగమునకు వచ్చెదరా? సంతలో మనమందఱము చేరినట్లు ఇప్పుడు చేరియున్నాము. సంతకలిసిన నెవరిదారిని వారు పోయినట్లు కాలముతీరిన నెవరి దారి వారిదేగదా; సహాయ మేమైనఁ గలదా?

శెంబి.— మనం సస్తే యీడుమాత్రం గూటాంలా గుంటాడోయ్ సావక. యీడికి పెల్లాం గిల్లాం ఓరూ లేకుంటే యీడిట్టనడం మెర్రియేదాంతం ముదిరింది.

పోల.— ఈ డంతా సూశ్చ్యాడోయ్; యముఁడూను గిముడూను.

సిద్ధ.— ఉండోశ్ ఉండోశ్, అల్లగ్గో మనోల్లు వొస్తుండారు. ఆఁ తాతయ్యకూడా వొస్తుండాడు. ఆఁ ఆఁ ఈడికే. మన మొల్లి ఓసోటుంటాం.

[తాతయ్య ప్రవేశించును.]

రాగము: బేహాగ్ - తాళము: ఆది.

తాతయ్య.—

న్యాయ మౌన - యిది తగునా -
ఓరి నంద వినర - మన జాతికి నగునా   న్యాయ॥
చిదంబర మనియెడి మాట - అది తగ దనఁగను మననోట,
మద మనఁ దగుఁగద నీయాట - ఇది తగదు వదలుం నీకు చేటా॥ న్యా॥
మాలల కేటి "తైప్పూశం" - అది చూడఁ బుట్టెనో విశ్వాసము,
వాడబాలుర కీయుపదేశము - బహుబాగాయె న్బలు మోసము॥ న్యా॥
వాడలో లేని యీ మేర - మతి వలదుర దానిని గోర,
మన పెద్ద లొప్పఁ గలతీగా - బలుబా గింతటినో రాగా॥ న్యా॥

తాత.— మరేంట్రా, యేంట్రా. ఒరేయ్ నందయ్యా! ఒరేయ్ అబ్బిగా నీవు శెప్పుతుండావే అది బాపనోల్ల దైవం, మనం కొలిస్తే సచ్చినాంరా నాయనా సచ్చినాం! నువ్వు మంచివోడివి. అన్నాయంగా నిన్నెవరో శెడిపేశినారు. నీయబ్బ నాకు శానా కావల్సినోడు. మీయబ్బ నేను ఒక్కయ్యోర్ఁకాణ్ణె కొలువు కొల్సి శేద్దాం శేశినోళ్లం. నూవు చెడిపోబాకు. మనం

బతికినన్నాళ్లు ఆ గాపనయ్యోర్లనే కొలవ్వాల; మన దేవుల్లనే కొలవ్వాల.

నందు.— తాతా, నీవును ఏమియు తెలియనివారివలె మాట్లాడెదవే, బాగున్నదా? బ్రాహ్మణుల కొకదైవమును, మాలల కొకదైవమునా? నిత్యానందము నీయఁగల దేవుని కొలిచిన చావనెదవే; ఈమీరు చెప్పెడు దేవతలను కొలిచిన మాత్రాన చావు లేదా? బ్రాహ్మణులను కొలువవలసినది నిజమే. అయినను, ఆ బ్రాహ్మణులకును, నీకును, నాకును, అందఱకును పెద్దయైన ఆ దేవునికొలుపు గొప్ప కాదా?

తాత.— అద్దో! మాటకు మాటంటే సరిగాదు. కులమోల్లు నల్గురూ మెచ్చాలె. అంతేగాక, మన దాసరయ్యోలు మనం ఏదైవం కొలవ్వాలనంటారో ఆ దైవమే మనం కొలవ్వాల. నూ చెప్పినా పెద్దదేవుణ్ణి కొలిస్తే, యీ దేవుల్లకంతా కోపం రాదా, ఆపాట్న, మనవాడ మీదికి అమ్మోర్లు, ఆవేశం, దూము అంతా రావా? పాపం, యేల శెడిపోతావ్.

నందు.— ఈమీమాటలు యుక్తమైనవి కావు. కులములు అన్నియు మనమై తెచ్చి పెట్టుకొన్నవి గదా? మీరు చెప్పిన ఆదైవములను మీరందఱును ఇన్ని దినములుగా కొలుచుచున్నారే, మన వాడలోకి, మీరు తెలిపిన ఆవ్యాధు లేవియును రాకున్నవా? కాకున్న ఆదైవముల పేర్లు చెప్పి అన్యాయముగా కోళ్లు, వేఁ

టలు పోతులు వీనిని బలియిచ్చి పాపమునకు పాలగుటయేగాక?

తాత.— నేను శానా పెద్దోణ్ణి; నామాట యిను. పెద్దోల్లు ఓగిరి గీశి నూ వీపుండా లంటే, ఆటే వుండాల. అది మంచిది. అంతేగాక ఎన్నాల్లుగానో వొస్తుండే కులము ఆశార ముండయే ఆటినంతా మనం యిడిశేస్తే పాపం కాదంట్రా?

నందు.— నిజమే. పెద్దలిన్ని దినములు చీకటిలో నుండిన మనము చీకటిలోనే యుండవలయునా? వెలుతురు చూచుకొనన నావశ్యకము గాదా? ఊరక యేల యిట్లు వృథాకాలక్షేపము చేసెదరు? ఎంతో పాపము చేసి యీమాలజన్మము నెత్తినారము. ఇంక నైన మంచిజన్మ మెత్తుటకు లేక ఆపరమానందదాయకుని సన్నిధానమునం దుండుటకు తగిన యుపాయము నాలోచింపక ఉండనగునా? తగునా?

తాత.— అయ్యోర్లగ్గాదంట్రా ఆదైవం? మనమంతా ఆదైవాన్ని కొలిశేట్టుంటే మనల్ని ఊళ్లో కెవ్వరా, ఆరిదేవళ్ణో సూణ్ణరా? ఊర్కె యెంద్రిపోకలు పోయి శెడిపోబాకు. మనం కొలవ్వాల్సిం దేదంటే—

ఉ. శేలను నమ్మి దైవ మని శేతులు మోడిశి సుట్టిపచ్చుచున్
సాలిగ నీరుగట్టి మటి సక్కగ దున్నుచు నత్తువెట్టుచున్
సాలుల దీర్చి నాటి యది సాగిగ కల్పుల దీసి పండగా
గాలము గాశి పొంగలిడి కత్తెరదేవుని పూజశేయుడే.

నందు.— అవును నిజమే. మనము కొలిచిన ఆదేవుఁడు మనలను చంపునా? ఆబ్రాహ్మణులపురాణములోనే యిటీవల వింటినే, ఆదేవునికి జాతిమతభేదములు లేవని.

తాత.— అట్టుంటే ఆదేవుడు బాపనోల్లని మాలోల్లని యేల పుట్టించాల?

నందు.— పుణ్యముచేసినవారిని సదా తన్నే చూచుచు, కొలుచుచు నుండుటకుగాను అట్లు బ్రాహ్మణులుగాను, పాపము చేసినారము గనుక మనల నిట్లును పుట్టించినాఁడు. ఇప్పుడు మీ రా దేవుని కొలిచిన పైజన్మమునకు మీరును బ్రాహ్మణులుగా పుట్టుదురు.

తాత.— (యోచించి) నూవెంత శెప్పినా మనం శేయగూడ్ని పని శేయగూడ్దు, శేస్తేసూడు, ముందు మనయింట్లో పెళ్లాంబిడ్డల్కు శేటు. ఊరోల్లు, బందువులు, కులపోల్లు అందరికీ కోపాలు, దగ్గర్రారు. దాసన్ని యెలేస్తారు. బాపనయ్యవోర్లు, మాల యెదవకు యింతపొగురా అని కొలువు తోశేస్తారు. ఆమెయిన కూటికిలేక, ఇల్లులేక, వాకిలిలేక అల్లాడాలె. మన దేవుల్లకు కోప మొస్తది. యియంతా యెంత తంటా లుండాయో సూడు. గనక వొద్దు నామాటినుః శెడాకు.

నందు.—

రాగము: నాదనామక్రియ - తాళము: ఆది.

మీసము నెరసినదే తాత - (నీ)ఆశ నెరయ లేదే
పాశము వచ్చెడినే తాత - పుణ్యము లేశ మయిన లేదే

మానవజన్మంబే తాత - మానిన రాదుగదా,
గూను వంగినావే తాత - కోపము విడిచితివా,
మేను సడలినదిగా తాత - మానితివా యహము.
క్లేశము నెడబాసియు తాత - చిదంబరేశుని దలఁపవయ్యా. మాసము॥

తాతయ్యా! ఇంతవయసు నిడుకొని యిట్లు నీవును వానివలె తెలివిలేక మాట్లాడెదవే, ఏమిచేయునది? వయసువచ్చినదిగాని నీకు మతిపోయినదే, కాలము సమీపించినదే, ఇంకను యిట్లుండ తగునా? నీకొక్క రహస్యము చెప్పెదను వినుము.

[అని విభూతి నెత్తినిడి నోట వేసి శివనామ ముపదేశించును.]

తాత.— ఆహా! ఏమిది? వీఁడేమో చెవిలో చెప్పినంతనె నాదేహ మొకతీరై మాటలువేరై యేవేవో తోఁచుచున్నవి.—నిజముగ వీనియందేమో ప్రభావమున్నది.—నందా! నీవు నాకు గురువైతివి. నామనసు ఆనందించెను. పెద్దబరువు దించి నట్లాయెను. నీయుపదేశము ఫలించెను. నీ కిదె నమస్కారము. నేను పోయివచ్చెద. నీ వన్నట్లు ఆశివపరమేశుని కొల్చుచుండెద.

నందు.— తాతా, అన్నియు నాపరమేశునాజ్ఞ. నీ వింక నిట్లే చేయుచుండుము. పొమ్ము. ఎల్లరకును దీని నుపదేశించుచుండుము. నేనును ఇంటికి వెళ్లి మాతల్లినిఁ జూచి ఇప్పటికి యజమానుని సెల వడిగి చిదంబరమున కేగెదను.

(నిష్క్రమించును.)

శ్రీ

# ప్రథమాంకము - చతుర్థరంగము.

స్థలము : మాలవాడ.

(మాలలు మగలఁ బ్రవేశింతురు.)

శెంది.— ఏఁయిఁరోఁయ్ యీఁడిగా, తాత య్యెల్లాడే, చాంచే పయిందింగా రాగానం ?

ఈరి.— అందుకే మనమూ యెల్దా మంటె వొద్దన్నావ్.

(తెరలో కలకలము.)

ఓరి యీరిగోవ్.

ఈరి.— ఆఁ ఉండ్రోశ్ ఓరో కూస్తుండాను.

శెంది.— ఆఁ మనోలే. ఎల్లుగాని కూయది. ఓహెూయ్. యెల్లుగా, ఈడీన. గుడికాడ.

ఎలు.— ఆ డున్నాం డున్నాండి.

శెంది.— ఏం దా తాతయ్యా యే మఁటాడాడు ?

(తాతయ్యా ప్రభృతులు ప్రవేశింతురు.)

తాతయ్యా.—

రాగము- నాదనామక్రియ- తాళము, ఆది.

దుడుకు వలదురా - క్రీడు మూడును
చెడుదుము చేరిన - పిడుఁదు, వానికి
నెకమై యుండుఁడు - చేరఁడు మనలను
కోరఁడు సుఖముల - నొడయుని కైనన్

అడుగఁ జాలఁడు - ఉడిగెను మూఁటిని
ఎడారిగాదు - పడాంగాదు
ఇడుమల దేనిని - గడనచేయఁడు
మడిచాయం దా - నడుగిడఁజాలఁడు.
గుడాకేశునే - యెడఁ గొనినాఁడు.
అంతరంగమున - సంతసంబునన్
మంత్రనంబు తా - నెంత్రయుఁ జేయుచు
అంతరాత్మ - జీవాత్మలెల్ల నాపరమేశుఁడె యని.
ఆనందము - సహజానందము
విద్యానందము - యోగానందము
బ్రహ్మానందము - పరమానంద మ్మని
నమ్మినవాఁడే - వాఁడనె గాదీ
పుడమిలోనె - లేఁ డేసను వాని
యీడేఁడును - మననందున కెప్పుడు॥
సరిలేరా నందునకున్ మన - వాడలోగాని, యింకేను గాని
హర చిదంబర మని యొకపరి యైనను
పరిపరివిధములఁ గోరుచు వేఁడెదు॥

శెంది.— ఇందుకా నిన్నంపినాది. బేష్. బలే వోడివే. ఆణ్ణి దారికి తేకుండా, ఆడిదారినే యిడ్శి నూగూడా ఆళ్లో శేర్నావే. బలే మొనగాడివే?

ఈరి.— నూ నిరగ తె స్నిడిపించండ్రా యిన్ని.

తాత.— ఊరికే చెడిపోకండి. మీ గ్రహచారం మీరు కుదురుపడుదారి చూడండి. వానిజోలికి బోకండి.

ఎల్లు.— జోలీని గీలీని. ఎల్లోయ్ యెల్లు. మఱి ముశిలోడు గాన యిడిశినాం గాని యింగో దైతేనా!

తాత.— మీా గ్రహచారము.

(నిష్క్రమించును.)

ఈరి.— ఏయిఁటిరా. ఇట్టుంటే బాగుంట్లేదే. అంతాఁకలియి కాలం శెడిపోతుండాదే యింగెట్లా ?

శెంది.— కాలంగాకుంటే - మంచీ శెడ్డా యిశారించేవోల్లు లేక యిట్లా పాడైనా? ఓపిల్లోడునందు వోల్ల యాడ సూశినా యాడి ఆటా పాటాగా ఉండాదే గాని మన దేవుల్లు గీవుల్లు అంతా ఏమై పోయిర్రా!

ఎల్లు.— అంకాళమ్మా గింకాళమ్మా యీళ్లంతా ఏమైరో? ఓగూ యీస్లా సక్కబెట్రాదా? ఏఁ తోసకుండాది మావాఁ.

శెంది.— ఏఁగాదోయ్. మన మిట్టుంటే సరిగాదు గాని రేపు రాత్రి అమ్మోరిగుడికాడ పొంగ లెట్టి పూజశి కాపు కట్టి, మల్ల జాత్ర శేస్తిమా అంటే ఆవేశం అమ్మ వారు అంతా తెలుపతాది. ఆపని శేస్తా మంటోయ్.

అందఱు.— అవు అవు చక్కంగుండాది - ఎల్లా.

(నిష్క్రమింతురు.)

శ్రీ

## ప్రథమాంకము - పంచమరంగము.

స్థలము : ఊరిబైట గుడికిముందు.

(7 తాళ్లు అమ్మవారు, ఇతరపూజాద్రవ్యములతో మాలలు ప్రవేశింతురు.)

పూజారి.— అంతా తయారుగుండదా. ఇంకా కానిత్తామంట్రా?

శెంది.— కానియ్యండయ్యా కానీండి. బిర్రీన కానీండి.

పూజా.— ఏ యీ తాంబూలాలు. దచ్చిన - పాణకం కుండల్లో అద్దవ్వణా. ఎలసీరు మీదంతా పైసా పైసా- ఇంకా నాకు శెకాల్చిందంతా ఉండాయా?

శెంది.— ఉండాయి మా రాజా.

పూజా.— ఇందులో మామూలు తప్పితే అమ్మోరికి కోప మొస్తుంది. మాదిగల మామూలు మాదిగలకు; మాలల మామూలు మీకు. మరి మామామూలు మాకూను.

శెంది.— తెల్చు తెల్చు సామి.

మాదిగ.— సామీ. మామామూలేంటిసామి. తెలిగాక అడగతాం.

పూజా.— తెగిన మేకపోతుల తలకాయలన్నీ మీయి. మీ రెందరున్నా మన్నికి నాగ్గేశి ముంతలు కల్లీల్లు, రెండేశి రూకలు, పదేశి తాంబూలాలు. రెండుపల్లు బియ్యం. ఎన్ని తెగినా పదికోడిపుంజులు.

మాదిగ.— ఆఁ అద్గది మారాజా. నిరుడు పూజ్జేశి సాలా యే

గేశేరు. మా మామూలు మామూలే, తప్పరా
దు.—ఏఁ మఱిఁగోటి మాకు, నానుపప్పు, సరి
మిడికూడా యియ్యాల్లండి.

శెంది.— ఇద్గో సామి. శివాలుసక్కంగా శెప్పాలె. తెల్పు
నా. అట్టుంటేనే యినాము లిచ్చేది.

పూజా.— ఇగ కానిత్తామంట్రా ?

అందఱు.— కానిండి, కానిండి.

పూజా.— ఓహోహో... కిలారించండి కిలారించండోయ్.

[అందఱును కిలారింతురు]

పూజా.—

యదుకులకాంబోది - ఆదితాళము.

పోతేరమ్మా పోతురాజా - కలియేలమ్మా కాశేరి.
మాతంగీ యో శౌడమ్మా - భద్రకాళి మహాకాళీ తల్లి.
బేతాళా వో మల్లక్క - వీరభద్ర వో చెంచక్క,
శాకిని డాకిని లంకిని యో - చాముండమ్మా శెంగమ్మా
శెంగాళమ్మా కుట్టిశాత్తాక - రేణుకాంబ వో గంగమ్మా
జంబిని యక్షిణి మన్నారు - అంకమ సప్తకన్నెలారా.

[అందఱు ననుకరింతురు.]

పూజా.— ఇక వ్రుదుకు వోయించండోయ్ కూకోని.

[నందుఁడు ప్రవేశించును.]

శెంది.— అయ్యోరా, ఇద్గో నందు డొచ్చాడు. బాగా ఆవే
శం ఆడి చెప్పాలె.

నందు.— మూఢులు. ఎంత చెప్పినను వినరు. ఎన్ని జీవహింసలు?
ఎంత పాపము? ఇవన్నియు, తరించుటకు దారులా;

పూజారి పొట్టపోసికొనుటకే గాని? ఆ వేశము చక్కఁగా నాడవలయునఁట — ఇంత కష్టమును ఏ ఖర్చును లేని మార్గముగదా నేఁ జెప్పునది. కాని, ఏమి జరుగునో చూతము.

శెంది.— అందఱును మరింత నీలు పుచ్చుకోఁడోయ్. కర్పూరం ఎలిగించండి. శివాలు శివాలమ్యోవ్.

[కిలారింతురు.]

శెంది.— నంబా, చెప్పకో యిప్పుడు నువ్వేం చెప్పకుంటావో. అమ్మోరువొస్తాపుడాది పూజారాయనకు బమలు.

(గేయము.)

పూజా.— పోలి మేరకాడనుండే బాలనాగమ్మతల్లి-
కల్లగాదంచు పల్కు చల్లగా బల్కవమ్మా॥

నీలాంబరి రాగము.

నందు.— కల్లమాటలకు నేల- కల్లదేవుళ్లఁ బిల్వ-
అల్ల మహ్మల్లఁ గావఁ - దిల్లయంబలుఁడు గలఁడే॥

పూజా.— సుంకుపాగాను సుట్టి - కిర్రుశెప్పులను మెట్టి
శెంగాయి దట్టిగట్టే - మదురయీరప్పదేవా॥

భైరవి రాగము.

నందు.— గంగాధరేశు మనము - పొంగుచుఁ గొల్తుమేని
మంగళం బిచ్చి మనల - చల్లంగఁ గాపాడునయ్యా॥

పూజా.— పోతురాజయ్యదేవా - పోతు బలులిత్తుమయ్యా॥
శిత్తంబు మార్చవయ్యా - జాతిదైవంబు గొల్వ॥

నాట కురంజి.

నంద.— సత్తింతయైన లేని - భూతముల కొల్వమాని
చిత్తంబులోనఁ బూని - జ్యోతి మయుఁ గొల్వఁదూని॥

ఆవేశము.— (ఆవేశముతో) ఓహొాయ్, ఓహొాయ్ (అనుచు నూగును)

పూజా.— అమ్మ, తల్లి. నూ వెవరు?

ఆవేశ.— (పండ్లుకొరుకుచు వేపాకు నములుచు కోపముతో) నన్నె ఱగరంట్రా ఎఱగరంట్రా, సూడండేమి శేస్తానో? మిమ్మంతా ఓటేపారి—

పూజా.— హా - హా - హా. - అమ్మ. తల్లి. వద్దు. వద్దు. చల్లని చూపుచూడు. తల్లి. ఏటలిస్తాం. పోతులిస్తాం. పొంగల్లెడ్తాం. బలెడ్తాం జాతర్లు శేస్తాం. ఏదిరా. కర్పూరం ఎలిగించండి, కాసిండి. తెగేయండి—

[లోపలశబ్దము. తర్వాత నెత్తుటిచేలితో నొకడు ప్రవేశించును.]

ఆవే.— నిరుడు నాకు సక్కంగా జాతర శేయక, బలెట్టక అంపేశారు.

పూజా.— అమ్మ, తల్లి- బుద్ది బుద్ది. సల్లసూపు. సల్లసూపు-ఈపాలంతా శేసేస్తాం.

ఆవే.— నే నెవరు తెల్సునా?

పూజా.— తెలవదు తల్లి.

ఆవే.— అంకాళమ్మ.

పూజా.— బుద్ది బుద్ది దండాలు.

ఆవే.— నన్నెందుకురా పిలిశారు?

శెంది.— అడగండయ్యా నందాయ సమాశారం.

పూజా.— తల్లి_ ఈమాలవాడలో పుట్టి పెఱిగి అల్లద్లో నిలుచుండాడే. నందయ్య-వాడు మావాడ మామూళ్లు

యిడిశి, శివ శంకర, అంటా ఏంటేంటో శాస్త్రా శిదంబరం శిదంబరం అంటా మాదేశ్శంతా కల్ల దేవుళ్లంటుంటాడు. ఆడికి బుద్ధొచ్చి నిన్ను కొలి శేట్టు శెయ్యాలే తల్లి.

అందఱు.— ఆఁ. అద్దద. అద్దది.

ఆవే.— ఓహోహోయ్- ఇనండి. ఆడు శెడితే శెడ్డాడు; ఆణ్ణి వొల్లికాటిరుద్రుడు పట్టుండాడు, పొదలడు. ఆడి జోలికి బోకండి. ఆని జోలికెళ్తే మీకంతా కష్టం— అయినాగాని నాకు పెతిఆదారం. పొంగలెట్టి పదే శియేటలు బలిస్తుంటే అంతా సక్కపరుస్తా.

పూజా.— ఆ ఆ ఆ. అట్టే అట్టే తల్లి.—

నందు.— వీరికోలాహలమున నేమి చెప్పినను వినువారు కారు. దూరమున నుండి యేమి జరుగునో చూచుచుండెద.

[దూరముగా వెళ్లును.]

ఈరి.— ఏయిఁరా. నందా. ఏంశేంటో శెప్పేవోడివి అమ్మోరితో పల్కు తెలస్తది. ఏడోయ్. ఆడేడి?.

శిదు.— ఆడప్పుడే యెల్లిపోయె బయమేశి.

శింగి.— సూస్తివా. ఆనికి బయ్యం.

పూజా.— ఇక సాలునంట్రా?

శింగి.— సాలు సాలు అమ్మోర్ని కొండెక్కించమనండయ్యా.

పూజా— (కర్పూరహారతి చేయును; ఆవేశగాఁడు అడి క్రిందఁ బడును.)

శింగి.— అమ్మోరికి ఎక్కువ నీలిచ్చుకొండోయ్.

[అందఱు త్రాగుదురు.]

(నందుఁడు ప్రవేశించి పూజా ద్రవ్యములఁ జిందఱవందర గావించి అందఱను పైఁబడి తన్ని పాఱఁదోలును.)

ఈరి.— (మరలఁ బ్రవేశించి) ఇదంతా గాదోయ్. నాకింకోటి తోస్తుండాది. రేపు పయిటాలబాపనయ్యవోరికాడి కెల్లి ఈనిసమాచారం తెల్పాలె. ఆయన నాల్గుపెడితే అప్పుడు అన్నీ కుదురుతది. శేస్తామంటోయ్ ?

అంద.— అట్లే చేస్తాం, పదండి.

[అందఱును నిష్క్రమింతురు.]

నందు.— వీరికి సన్మార్గము త్వరగా పట్టువడదు; వారిగతి యది. ఈఘోరకృత్యములఁ జూచినపాపము హరించుటకై ఈశ్వరుని బ్రార్థింపఁ బోయెద.

[నిష్క్రమించును.]

శ్రీ ర స్తు.

అ వి ఘ్న మ స్తు.

# న ం దు ని చ రి త్ర ము.

## ద్వితీయాంకము — ప్రథమరంగము.

స్థలము. మిరాశీదారునింటి వెలుపలిభాగము.

[ఉయ్యాలపై బ్రాహ్మణుడు కూర్చుండియుండును. భార్యకృష్ణమ్మ తములపాకులు మడిచి యిచ్చుచుండును.]

బ్రాహ్మ.— సుబ్బయ్య వచ్చినాడా ?

భార్య.— లేదు.

బ్రాహ్మ.— మఱి నేటిఖర్జూరము ఎవరుచేసిరి?

భార్య.— మీరు చెప్పండి.

బ్రాహ్మ.— నీవు చేస్తివా?

భార్య.— బాగున్నదా ?

బ్రాహ్మ.— బాగుంటేనే అడిగింది. నీవు చేస్తావా ?

భార్య.— అవును.

బ్రాహ్మ — నీ వెప్పుడు నేర్చుకొంటివి ?

భార్య.— సుబ్బయ్య చేస్తుండగా చూచి నేర్చుకొంటిని.

బ్రాహ్మ.— అయితే యిన్నాళ్లేల చెయ్యలేదు?

భార్య.— బాగుంటుందో లేదో అని యిన్నాళ్లు భయంగా ఉండింది. ఈవేళ అయినా గాని చూస్తా మని

తెగించినాను. నిజంగా బాగుండిందా. ఎగతాళా?

బ్రాహ్మ.— నిజంగానే బాగుండింది. రేపుకూడ చెయ్యి.

భార్య.— సరే. ఈవేళ యిది చేసేటప్పటికే యెంతో కష్టముయింది.

బ్రాహ్మ.— ఎందువల్ల?

భార్య.— అక్కడు యిది యిష్టములేదు.

బ్రాహ్మ.— ఎందుకు?

భార్య.— నెయ్యి, గోధుమనూక అన్ని ఖర్చుపుతుం దట. ఇంకేమేమో అం టుంటుంది.

బ్రాహ్మ.— ఇంకా యేమి?

భార్య.— దూబరదిండితన మట. ఎప్పుడుచూచినా తినడమే. సంసారము యేట్లో కలిశిపోతుందట. నెత్తిమీద గుడ్డ వేసికొనవలసిందే నట. ఇంకా యేమేమో తిండి తిండిగా, నేను నేనుగా దివాలా తీస్తారట మీరు.

బ్రాహ్మ.— పిచ్చిది. ఎక్కడనో శుద్ధద్రాభలయింట్లో కాపరం చేసి అత్తవారింటిగుణాలు బాగా పట్టుబడ్డవి. కడుపుకు తినక కాల్చుకోవలె కాబోలు.

భార్య.— అదేమో. ఈఖర్చంతా మరింత నేలలమీద వేస్తే బాగుండదా అని అంటుంద, నిజమేగదా?

బ్రాహ్మ.— అవును. నిజమే. ఇప్పుడుండే నేలలు అనుభవించే దానికి మనుష్యులు లేరు. ఇంకా నేల లట భూము లట? ఉండేది ఆలుమగడు చల్లంగా అని మన మిద్దరము, అమ్మాయి ఒకతె. ఏందరో ఉన్నార్లు

బాగా తినవలశినది. మంచిగుడ్డలుకట్టవలశినది. నలుగురికి పెట్టవలిశినది. ఇంతకన్నా వేరే అనుభవము లేదు. ఆత్మ తృప్తిపడవలిశింది ముఖ్యము. అది తృప్తిపడితే అన్ని దైవాలకు తృప్తి.

భార్య.— ఏమి యీవేదాంతం మాటలతో?

బ్రాహ్మ.— మాటలుకావు, నాయేర్పాటు చెపుతాం విను. మనసు తృప్తిపడేదానికి ఎన్నివిధాల చెయ్యావచ్చునో అన్ని విధాలు చేయవలశింది. అది—

భార్య.— ఇట్లాటివారు నాకు ఎన్నాళ్లుగా చెప్పుతున్నారు రవ్వలడ్డిగ తీశియుస్తా నని?

బ్రాహ్మ.— నీ వడిగేదంతా యిప్పటికి నెల రెన్నెల్లుగానే కదా. ఈకోత కానీ తీశిస్తాను.

భార్య.— దానికేమి యిప్పుడు తీసుకుంటే పైకం కోతకాగానే యిస్తానంటే ఒప్పుకుంటారు.

బ్రాహ్మ.— నీవు గడుసుదానవు. సమయంచూచే ప్రస్తావిస్తావే. ఉం సరేకాని, మన సెట్టిరానీ, చెప్పి తెమ్మందాము.

భార్య.— పొద్దున మీరు పొలంమీదికి వెళ్లివుండినప్పుడు సెట్టి వచ్చియుండెను. అడిగితిని. ఉన్నదని ఒకటి యిచ్చినాడు. ఎవరికో జమీందారులకు రెండు చేస్తే వారు యిప్పుడు ఒకటే చాలు నన్నారట. ఆరెండవదేనట యిది, చూడండి. (ఇచ్చును) ఇప్పుడు వస్తా నన్నాడు.

బ్రాహ్మ.— (చూచి) ఇది చిన్నదిగా ఉందునేమో వేసుకొని చూస్తివా?

భార్య.— చూస్తిని. ఇప్పుడు కావలిస్తే మీరు చూడకుండేమి?

బ్రాహ్మ.— (మెడలో వేసి) సరే బాగున్నది. ఏమి వెలట?

భార్య.— ఎనిమిదివే లట.

బ్రాహ్మ.— ఎనిమిదువేలు?

భార్య.— ఎనిమిదివేలే. మహాప్రమాదం. మన యీడువారి యిండ్లకు పోతే ఒక్కొక్కరు వేసుకొని ఉండేది చూస్తే మహాసిగ్గుగా ఉన్నది. గోపాలయ్యగారి భార్యమెడలోని పతకమే పన్నెండువేలట. రామస్వామయ్యగారి భార్య ముక్కుపుడక పదహారువేలట. వారింటిబిడ్డ మెడలో ఉండేపతకం ఎనిమిదివేలట. వారేమి మనకన్న ఎక్కువవారా?

బ్రాహ్మ.— పైకం పోతుందే ఎక్కువే అని కాదు. నీకు యిప్పుడు తీస్తే, మరి అమ్మాయికీ ఒకటి తియ్య వలెనా? ఇక నది అత్తగారింటికి పోవలసినదినాలు సమీపిస్తున్నవా? రెండేండ్లుగా పంట చక్కగా లేదని నెరుగుదువు. మన రైతులందఱికి అప్పిచ్చియున్నాము. అమ్మాయికి ఓలివనుసవగై రాలకెంత లేదన్నా యిరవైవేలన్నా కావలెనా? ఇప్పటివరకు మన అమ్మాయికి పట్టుమని ఒక పెద్దనగ లేదు. అన్నిఖర్చులు చేరితే తట్టుకోగలమా అని యోచన.

భార్య.— ఇట్లంతా యోచనచేస్తే అయ్యేదికాదు. ఈసారి కాకుంటే పైసారికన్నా అప్పు తీరుస్తాము. నాకేమో

యీఅడ్డిగమీద మోజుగా వుంది. ఇద్దరికీ తీసి వ్వండి.

బ్రాహ్మ.— సరి. అయితే కాని నీమనసు కెందుకు కొదవ.

నౌకరు.— [ప్రవేశించి] అయ్యా, సెట్టి వచ్చియున్నాడు.

బ్రాహ్మ.— రమ్మను.

[నౌకరు వెళ్లి సెట్టిని పిలుచుకొని వచ్చును.]

సెట్టి.— దండాలండి దండాలండి. అడియేఁ అడియేఁ, దా సానుదాసఁ.

బ్రాహ్మ.— కూర్చోండి సెట్టిగారు.

సెట్టి.— అడియేఁ అడియేఁ.

బ్రాహ్మ.— ఏమండి, మీరు పెద్ద కలహం తెచ్చిపెట్టినారు?

సెట్టి.— రామానుజ రామానుజ, కలహమా?

బ్రాహ్మ.— ఔను.

సెట్టి.— రామానుజ. రామానుజ. నే నే మెరుగనండి.

బ్రాహ్మ.— ఎరగరా? మరి చూడండి. చేత పైకం లేనప్పుడు అడ్డిగ తెచ్చియిస్తిరి. ఆడవాళ్లు కావలెనని మూర్ఛం చేస్తున్నారు. ఈసంవత్సరం హైకానికి కొంచెంకసాలా.

సెట్టి.— రామానుజ. రామానుజ అడ్డిగనా? సరి. ఏమిరా అపచారం అనుకొంటిని. సరి. ఇదేమండి అట్లా సాయిస్తారు? మీదగ్గర ఒకమంచి బేరం చెయ్యావలె నని అడియేఁ శానాదినాలుగ ఉంటిని. అమ్మ గారు మంచిఅడ్డిగఒకటికావలె అంటుండిరి. ఇది మంచిసొత్తు. అమ్మగారు ఆయార్లవలె.—రాజుసం స్థానానికి రెండుచేయిస్తే ఒకటి తీసుకొని ఒకటి వ

ద్దన్నారు. ఎప్పుడెప్పుడు వారామూల సాయిస్తు రా అని ఉంటిని. అది మనవద్ద ఉండవలసిందండి. ఇది-నాకు యెంబెరుమానారు సన్నిధివంటిది. పైకాని కేమి మీ రెక్కడ పోతారు? నే నెక్కడ పోతాను?

బ్రాహ్మ.— మీరు అసాధ్యులండి. ఖర్చుకాసిదాన్ని మానెత్తిని కడితిరి.

సెట్టి.— రామ. రామ. ఆరామునితోడు దోషం లేదనండి. అడియేన్ అట్టాంతా తమవిషయంలో పొరబాటు చెప్పేవాడు కానండి. నాసమాచారం - ఆ - అదేమి మీరు మొగం తెలియనివానివలె సాయిస్తారే? ఇది మంచి ఉలాందాలు నూట యిరవైయెనిమిది పట్టులు తీర్చింది. కట్టడానికే ఆరునెలలయింది. అది యింటికి వచ్చినవేళ చూడండి. మనయింట్లో శుభకార్యాలు జరగవలె. ఇంకామంచి గిరాకి రావలె. మీరు మరేమి అడ్డం చెప్పవద్దండి. అమ్మగారిమనసుకు ఏమీ కొదువవద్దండి.

(అన్నపూర్ణమ్మ ప్రవేశించును.)

అన్నపూర్ణ.—అమ్మా, అమ్మా యిటురండి యిటురండి, మీకు మనముడు పుట్టినాడు.

భార్య.— మనముడా?

అన్నపూ.— ఔను. వేగరం రండి (లోపలివైపు చూచి) పెద్దకూటం అరలోకి తీసికొనిపొండి వస్తున్నాము. (కృష్ణమ్మతో) మన అమ్మాయి—

బ్రాహ్మ.— అమ్మాయి యేంది— మనము చేందమ్మా?

భార్య.— ఏం దమ్మా?

అన్న.— ఈ కాలం వాళ్లకు అన్ని తెలుసును. ఒకటీ తెలియదు. మన మీనాక్షి సమర్తైంది.

భార్య.— మన మీనాక్షా? ఎప్పు డెప్పుడు?

సెట్టి.— చూస్తిరా. నామాట ఎప్పుడు పొర్లుకాదండి. అది సత్యం.

భార్య.— పోదాం (అన్నపూర్ణమ్మతో) పద.

[కృష్ణమ్మయు అన్నపూర్ణమ్మయు నిష్క్రమింతురు.]

సెట్టి.— దినవారా లన్నీ బాగుందాండి?

బ్రాహ్మ.— ఇకమీదకదా విచారించవలెను. మాపురోహితులను పిలిపించవలెను.

సెట్టి.— మన అల్లుడు యిప్పుడు యెక్కడ వున్నారండి. ఈ ప్రయోజనానికి రావలసిందే కదా ఆయన.

బ్రాహ్మ.— ఔను, రావలశిందే. ముందు వారికి శుభం చెప్పి పంపవలె. అంతా చాలాపను లున్నవి. అక్కడిసందర్భా లెట్లున్నవో?

[కృష్ణమ్మ ప్రవేశించును.]

బ్రాహ్మ.— ఏమది?

భార్య.— మన మీనాక్షి సమర్తయింది. పెద్దపడసాలలో అరలో కూచోపెట్టి వచ్చినాను. కావలసిన సామాను లన్నీ తెప్పించవలె.

(ఆడుబిడ్డ రంగమ్మ ప్రవేశించును.)

రంగమ్మ.— ఊరికే లేనిపోని జంఝాటకం పెట్టుకోవద్దు. సాంగ్యం పోనీక అయిందాంటే అయిం దనిపించండి. దానికేం, వట్టి జంభాలకు పోవలె నని లేనిపోని ఖర్చులు పెట్టిస్తుంది. పోయిననవరాత్రికి చూడలా? ఇంట్లో పెద్దదాన్ని నామాట విని అంతా అయిందా అంటే అయిందనిపించండి.

భార్య.— నాకేమి? నే నేమీ చెప్పలేదు, అది కావలె, ఇది కావలె అని. మీయిష్టం యెట్లో అట్లే కానివ్వండి. మీకులేని పరువుప్రతిష్ఠలా నాకు? నేనేమి వచ్చిందాన్నేకదా.

వాసిష్ఠ.— నీవేమిటి చెప్పడం? ఇంకా యేంచేసేవి. ఏమి కావలిసింది ఆవిషయం ఏమిప్రస్తావనే లేదే? ఇంతలో నీమనసులో ని వేమో తలచుకొని కోపపడుతున్నావు.

రంగ.— కోప్పడుతున్నానా? అంతా మీరు పోయిందే పోకలా? కొంచెమున్నా యిల్లు వాకలి సంసారం ఏదీ యోచనలేదు. అన్నీ దూబరదిండితనాలేనా? నేసమర్తయినప్పుడు మానాయన తుదకు పేరంటం కూడా పిలవవద్దన్నాడు. ఊరికే మేళాలు తాళాలు మకరాలు అంతాచేస్తూ నెత్తిమీద గుడ్డవేసుకొనేపని చేయబోకండి. కాపరానికి వచ్చి పట్టుమని యింకా పదేళ్లుకాలేదు. అప్పుడే సాతంత్రం. మట్టు మర్యాద లేక ఎవరంటే వారి ముందు నిలుచుకొని

మొగునితో మాట్లాటం బాగుంది; వృద్ధికి రావచ్చు
ను. దానికి తెలివిలేకపోయినా నీ కేమయింది?
మంచి—

బ్రాహ్మ.— అక్కా ఇదేమీ బాగుంట్లేదు.

రంగ.— బాగుంట్లేదా ?

బ్రాహ్మ.— అవును. ఇదుగో నే చెప్తావిను. ఇట్లాటిమాటలు చక్కగా ఉండవు. పెద్దదానవుగా ఊరికే ఒకచోట కూర్చొని ఉండు.

రంగ.— ఒకచోటనే కూర్చుండడానికి నేనేమి కఱ్ఱమొద్దునా? బండనా? అంతా వెఱ్ఱిపోకలా ?

నాక.— [ప్రవేశించి] స్వామి- మనమాలలు వచ్చియున్నారు. అరుస్తూ మిమ్ముల నేమో అగత్యం చూడవలెనని అంటున్నారు.

బ్రాహ్మ.— రమ్మను.

[మాలలు ప్రవేశింతురు]

గేయము. ఆదితాళము.

మాలలు.

అయ్యా నోక మనవిగద, మన నందుని చరితమెల్ల నదయేమో - మతి
మతి చెడిపోయెగ | అయ్యాగో ||

వాడెల్లో, లేని పోని, వాడుకలఁ దెచ్చి పెట్టెగ - వలసపోవుదు
మయ్యా | అయ్యాగో ||

మఁతిమతి వెఱ్ఱివాని చందమునఁ జూచి చూచి - విఱ్ఱవీగుచునుండుగ ||
అయ్యాగో ||

అల్లవాఁడు - తిల్లకు మమ్మెల్లఁ దిరునాళ్లఁ జూడ రండని యల్లరి చే
యుగ || అయ్యారో ||

అట్టివాఁడు కట్టెఁదీసి కొట్టునంచు భయమందుచుఁ - పలుకఁడు మేటు లెటులో॥ అయ్యగో॥

అన హీనముగాదా మాకు మానము లేదా - మా దేవుఁడు పోతురాజే॥ అయ్యగో॥

మా దాసర్లతోడఁ గూడి, పోదె లడిగినాము- మోసము గాదయ్యా- అయ్యగో॥

వొల్లకాటి రుద్రుఁడీణ్ణి - వొచ్చి యత్తే - పట్టినా డంట - వొదిలి పోవడంటా - అయ్యగో॥

వొదలడంట - కదలడంట - మెదలడంట - తుదిదాఁక వదలి పోఁడు మయ్యా - అయ్యగో॥

బారిష్టు.— ఆహాఁ. అటులనా? అంతకాతర మాయెనా వెధవకు? ఏమియు తెలియుని సాధు వని యెంచి యుంటిని వానిని - అట్టివాఁడు మీవాడ కట్టుదిట్టములు బాసి చిదంబర మేగునటనా? రెండురోజులుగా రాకుండగా ఒళ్లుచక్కఁ లేదు కాబోలు ననుకొంటిని. అది నిజమేనా?

శెందిరి.— స్వామి. మఱేమి లేదు. సక్కఁగా- దిట్టంగుండాడు. ఇటీయల కొన్నాల్లుగ రేపుటాల్లో యాణ్ణో అవుపడకుంటే శేనికాడో, యేటిసాయో గొడ్డుగోదలకు పచ్చికోకఁ- అంటున్నా దేవరా - అంటున్నామూ-సామీ- మారాజులు మమ్ము కాయాల, బుద్దిబుద్ది. మన్నించాలా- ఆడు శేశినతప్పు. మాకేం తెలవదు. సామీ యాడ కెల్తాడ్రా అంటూ ఓనాడు. అల్లా యేసమాని శేను అయ్యవారుండారా, ఆ అయ్యవో

రింటికాడా అదేంటో సదవతా కతచెప్తారే ఆడ అది యింటా దూరంగా నిల్బడుణ్ణాడు, మొన్న సుక్కురారంనాడు. ఆణ్ణి పట్టి అట్టె అందరు అడుగుదుం గదా మమ్మ ల్నంతా గెదమాయించి మాలో పదకొండుమందిని, యెంటయేసుకొని అల్లా తిరుప్పంగూరి కెల్లొచ్చినాడు సామి. ఒల్లూ లేదు. గిల్లా లేదు.

బారిష్ట.— తిరుప్పంగూరికి వెళ్లివచ్చినాడా?

శెందిరి.— ఔను సామి.

బారిష్ట.— ఇప్పు డెక్కడ నున్నాడు? నేడు పనికి పోయినాడా?

శింగ.— ఇంటికా డుండాడేమో తెలవదు. మఱి మొన్న మాకులంపెద్ద తాతయ్యచేత సెప్పించినాం శానా దూరిం ఇన్లె సామి. నిన్నా రేపు మాదాసరయ్యను పిలిశి అంకాళమ్మకు పూజశేశి పొంగలెట్టి యేంటేం టో అంతా శేశినాం గాని, అదేంటో వాల్లకాటి పుద్దురు డంటు, ఊణ్ణెపట్టినా డంటు మారాజా.

బారిష్ట.— [ఆలోచించుట నభినయించు.] మఱచితి – మఱచితి.

ఉ. నేఁ డుదయంబు వాఁ డిచట నేగుపుతోఁ గపటంపుబుద్ధులన్
ఆడుచు నుండఁ బొమ్మనుచు నాఁతి చేసినఁ బోఁడు మూర్ఖుఁడై;
వాడకుఁ గాపువారి కిఁక వా యధికం బని విందు, కంటి నే
వీడఁ బటంటు, భక్తి యనఁటు వీనిఁ జిదంబర మేఁగనిత్తునే?

ప్రొద్దున నిక్కడికి వచ్చియుండెను. తోటకు పోయి కపిలెబానను మాదిగవాని కిచ్చి తట్టుకొని రమ్మం

టెని పోయినాడు. వచ్చును- రాగానే విచారించెద. మీరు వెళ్ళండి.

నారి.— సామి. ఆడట్టుండటం మాకేం సక్కంగుండ్లా. ఎన్నాళ్ళకాణ్ణుంచో సక్కంగా, యేయిలేక కడుపుగా ఒస్తుణ్ణ యీమాలాడకు సామీ యినాళకాలం యీడివోల్ల పుట్టిరి, మారాజా. మేము ఇంగా బతక లేము.

రాగము మోహన. మిశ్రయేక తాళము.

బెబ్బులి చందను బిబ్బరించాడుర
అబ్బా మాయబ్బా యీదబ్బర యేమో.
గొబ్బున శివ యని దబ్బం దట్టించుర.
దబ్బకున్న మటి దెబ్బల నాడుర.
శెబ్బర గాడయ్యా - గుబ్బ రాయులతో.
అబ్బబ్బ తబ్బిబ్బు - తొడ బెల్ల మిడుగా

బారిష్టా.— సరి మీరందఱు వెళ్లండి; నేను వానిని చక్కగా విచారించెదను శిక్షించెదను. అంత పోతిరమా వానికి? చిదంబరమును గిదంబరమును-బందకొయ్యకు వేయిస్తా నీవేళ రాని.

[అందఱు నిష్క్రమింతురు.]

రంగస్వా.— చూస్తిరా - విలయాలు- ఇవి అంతా చూచు కొంటూవా, ఇంట్లో వేడుకలు చూచుకొంటూవా?

బారిష్టా.— అక్కా, నాకోపము వచ్చును. నీపని చూచుకొని వెళ్లు. ఆదరిప్రల యింట్లో మేమని కాపురం చేసినావో

గాని అంతా ఆదరిద్రపుయోచనలే. నిన్ను కాదని
ఒకమూల పడియుండు పో.

సంగ.— ఏపీడ యెట్లా పాడైపోతే నాకేమి? చక్కపడేదారి
చెప్పితినేగాని. సరసరి – చెడిపొయ్యేకాలం, నాకేం
నాదారిని నే పోతా. (అని కోపముతోను దుఃఖము
తోను ఎదుటవచ్చెడు పురోహితురాలిని త్రోసి
కొనుచు వెళ్లిపోవును).

[సుబ్బమ్మ ప్రవేశించును.]

సుబ్బమ్మ.— అమ్మా పేరంట్రం యెక్కడెక్కడ ఏమని పిలవ
మంటారు? కావలసినవస్తువు లంతా తెప్పించారా?

భార్య.— మాకేం తెలుసును? అప్పు డనగా చెప్పిపంపితే
యిప్పు డొస్తున్నారు. ఏమేం కావాల్నో వచ్చి చె
ప్పితే గదా?

సుబ్బమ్మ.— విస్తట్లో అన్నం పెట్టుకొని కూర్చొని కలుపుకొని
ఒక్కముద్ద నోట్లో వేసుకునేటప్పటికి మన అమ్మా
యి సమర్తయిందని విన్నాను. తీరా మజ్జిగన్నం తినే
ప్పటికి మళ్లీ పిలుస్తున్నా రని అంటే ఆదాబాదా
రెండుమెతుకులూ నోట్లో వేసుకొని చెయికడు
క్కొని ఎంగిలాకెత్తి దొడ్లో పారవేసి అలికేం
దుకు పేడచూస్తే పేడలేకపోయింది. మాటి కావే
రమ్మగారింటికి వెళ్లితే తద్దినబ్రాహ్మణులు భోంచేస్తు
న్నారు, ఎత్తుకో పోకూడ దన్నారు. ఆఁ అంతా
ఆచేత్తోనే ఎగవవీధికి కనకమ్మగారింటికి వెళ్లి
యింత పేడ తెచ్చుకొని వస్తుగదా నుక్క ఒకటి

వంటయింట్లోనుండి బయిట వస్తున్నోంది. ఏందాకిందో యేమో నని వంటయింట్లో చూస్తే అన్నం తపెల బోర్లపడున్నోంది; మజ్జిగ మఱిగ దొర్లి నే భోంచేసిన చోట పడున్నుది.

బ్రాహ్మ.— పోనిత్తురు. ఇక జరగవలశింది చెప్పండి.

సుబ్బ.— మఱియిక జరగవలశిందేమి? ఆఅన్నంకాస్తా కుడితితొట్లో పారవేసి తప్పాల తోముకొని నిప్పులో పార్లించి మఱిగను దొడ్లో పూడ్చాను.

బ్రాహ్మ.— మన యింట్లో జరగవలసిందేమి?

సుబ్బ.— అన్నీ చక్కగానే జరగవచ్చును. నేనేమి మళ్లీ స్నానం చెయ్యలేదనుకొన్నారా? సుద్దికాస్తా పెట్టి యేటికి వెళ్లి గుడ్డలుతుక్కొని స్నానంచేసి మడుగు బట్టకట్టుకొని బొట్టు పెట్టుకొని యిదిగో మీరు కోప్పడుతారేమో నని దబ్బున వచ్చానండి.

బ్రాహ్మ.— అది కాదమ్మా, మంచిచాదస్తంగానే ఉన్నది. ఇప్పుడు మనయింట్లో జరగవలసింది యేమి?

భార్య.— సరి, ఇక మీపురాణమైందా?

సుబ్బ.— మీకేం సౌఖ్యాలు; మమ్మల్ని వైదికులను చూస్తే పరిహాసం. అరుస్తారని మనకు శానా కావలశినవారేఅని ఆదాబాదా ముగించుకొని వచ్చాను, పసుపుగూడా చక్కగా పూసుకోకనే. స్నానానికిపోతూ అవసరంలో అది కాస్తా మఱిచాను. మళ్లీయింతమారం రావలెనే అని ప్రొద్దున బండమీద రా

చినపసువుకొంచెం అంటుకుంటే దాన్ని ఆతడిచేతు
ల్లో రాచిపూసుకొని నాల్గుమునకలు పెట్టి వచ్చాను.

బాలిష్ఠా.— మీ మునకలును, గినకలును, అవసరమూ పనీ
తెలిసేదిలేదు. శుద్ధవైదికపు చాదస్తం. ఇక కావ
లసిందేమో శీఘ్రంగా చెప్పండి, పొద్దు లేదు.

సుబ్బ.— దినవారాలన్ని బాగున్నాయా? అమ్మాయి యేంచీర
కట్టుకుణ్ణింది? ఇదుగో చూడండి, యిప్పుడే చెప్పతా
ను. బీదవాళ్లం, మిమ్మల్ని ఆశ్రయించినవాళ్లం. అది
గోనండి ఆచీరెకాస్తా నాకు చేరవలశింది. పాముముం
డ చాకలిది యెక్కడికి పోయినా నాకు దాయాది.
దానిపేరూ మాఆడబిడ్డ పేరూ ఒకటే. అందుచేత
ఆడబిడ్డతనంగా అన్నీతనకే చేరవలె నంటుంది.

భార్య.— పోనిత్తురు. కొత్తదే యిప్పిస్తాను. ఏమేం కావలె
నో తెప్పిస్తా చెప్పండి.

సుబ్బ.— మీరు మహారాజులవలె పార్వతీపరమేశ్వరులవలె
కలకాలం కడిపెడుబిడ్డలతో ఉండవలె. నే చెప్పేది
నాడుక ఆచారమండి; కొత్తదిచ్చినా ఆచారం తప్పక
ఆచీర వదలరాదండి.

బాలిష్ఠా.— సరే యిప్పిస్తాను, గాని ఆపైన?

సుబ్బ.— పాలుపండు యిప్పించారా?

భార్య.— అయింది.

సుబ్బ.— అదేమన్యాయమమ్మా? బుచ్చమ్మగారింట్లో పిల్లసమ
ర్తయితే పాలూను పండూను యివ్వక యేదో

అంగట్లోనుంచి కొనుక్కొచ్చి యిప్పించారట. ఏమి కలికాలం!

బ్రాహ్మ.— ఇశ్శ్య.

సుబ్బ.— మరి మకరం గికరం కట్టించే యేర్పాటేమైనా ఉన్నదా?

బ్రాహ్మ.— అన్నీ యే మేమి కావలెనో చెప్పండి.

సుబ్బ.— మేళంగూడా ఉండవలెనండి. మొన్న గౌరీభాయి యింట్లో మేళంపెడితే మాపాటకు యెదురు పాడ నన్నాడు. మనయింట్లో తంజావూర్లోనుండి మేళగాణ్ణి పిలిపించి చూడండి ఎట్టచేస్తానో నని నే చెప్పానండి. కనుక మీరు మంచివాణ్ణే పెట్టించండి.

భార్య.— ఇంకా ?

సుబ్బ.— తమలపాకులు, వక్కలు, మంచి పండ్లు, ఏలకాయలు, పసుపు, కుంకుమ, చిమ్మిలికి నువ్వులు, బెల్లం- ఇది గానండి మీరు యిప్పటివారివలె అదంతా తూష్ణీం చెయ్యించొద్దండి. శాగా పెద్దవెలక్కాయలంతేసి వుంట లిస్తేనేగాని పసుపు గాదు.

[నౌకరు ప్రవేశించును.]

నౌకరు.— స్వామీ, నందుడు వచ్చి యున్నాడండి.

బ్రాహ్మ.— ఆహా వచ్చినాడా. సరే, యెదురుగా రమ్మను కుంకను. సమయానికే వచ్చినాడు. గుమాస్తాను రమ్మను.

నౌకరు.— చిత్తము. (అని వెళ్లును.)

బాప్రిష్ఠ.— (భార్యతో) అక్క యేమన్నా అన్నదని చెవిలో వేసి కోక పని కానివ్వండి. ప్రయోజనకాలం నలుగురు వస్తూపోతూ వుంటారు. తగువులుగ వుంటే నలుగురు నవ్విపోతారు. బాగుండదు.

భార్య.— అయితే నేను తగవు లాడినానా?

[గుమస్తాప్రవేశించును.]

కృష్ణరావు.—(ప్రవేశించి) నమస్కారము స్వామీ!

బాప్రిష్ఠ.— మన అమ్మాయి పుష్పవతి యైనది.

కృష్ణ.— సంతోషమండి.

బాప్రిష్ఠ.— సాయంత్రములోపల శృంగారాలు మంచిమేళం యింకా యేమేమి కావలెనో అన్నీ సిద్ధం చేయించండి. ఇదుగో మన సుబ్బలక్ష్మమ్మగారు వివరంచెబుతారు. వెనక అక్క నడిగి మన వెవరికి మనబంధుజాలంలో శుభలేఖలు వ్రాయవలెనో అన్నీ వ్రాయించండి.

కృష్ణ.— చిత్తమండి.

బ్రాష్ఠ.— ఈనాల్గురోజులూ మీరు యిక్కడనే ఉణ్ణండి.

భార్య.— రుక్మిణీభాయమ్మగారిని యీనాల్గు రోజులూ యిక్కడనే ఉణ్ణించండి.

కృష్ణ.— చిత్తమండి.

బ్రాహ్మ.— మఱి నేను నందునితో మాట్లాడి వచ్చెదను.

[కృష్ణరావు వెళ్లును; నందుఁడు ప్రవేశించును.]

నంద.— స్వామీ,

రాగము : ఉసేని. తాళము : రూపకము.

తిల్లయంబల స్థలము గలదంట - అది గన్నవారికి
మఱి జన్మబాధ లేదంట॥
గోపుర శిఖరములు గలవంట - కనుఁగొన్నవారికి
దాపున యమభటులు రారంట॥
మాపుతేని చూపు గలదంట - గోపురములోన
చూపరుల కానంద మౌనంట॥
వేంకటార్య సన్నుతుం డంట - నటనేశమూర్తి
యంకితుండు భక్తులకంట।
తాప నాకు ననుమతిచ్చి - ఓస్వామి మీరు
నావగఁ దీర్పఁగ వేఁడుదు।

తిల్లయంబల మను నొకదివ్యదేశ మున్నదంట. అందు ఒక గొప్ప శివాలయ మున్నదంట. ఆయాలయమున నటనసభేశమూర్తి యున్నవారంట. స్వామీ, ఆ మూర్తిని దర్శనము చేసినవారికిఁక జన్మమే లేదంట. ఆ ప్రదేశమును చూచి యామూర్తిని దర్శించి రావలె నని నాకాశ పుట్టియున్నది. కనుక నాకు అచ్చటికి పోయిరాను సెలవీయ వేడెదను, స్వామీ.

(నమస్కరించును.)

బ్రాహ్మ.— నందా,

రాగము : శంకరాభరణము - తాళము : మిశ్ర ఏకము.

వాడవారల శివభక్తిచేయ ప్రేరేపించితో నియమించితో?
రేపు మాపును వచ్చి యేగుచుండిన నది సేవయా సందిసేవయా?
బానిసవాఁడగు నీ కింత పోతరమేలరా? యిది చాలురా?
గంగజాతర సేయ నందఁజేరి ఖండించితో దండించితో?
తలక్రిందులైనను పిచ్చుక పక్షులరాజౌనా? యిది బాగౌనా?
నీపోకలట్టె నిన్విడుతునని మది నెంచితో గడిమించితో?
శంక లేక బానిసీని కైకోరిక యెట్టురా? మదిఁ బుట్టెరా?
వేంకటాచలనుతుఁ గొల్వఁగోరిన నిన్నుతిట్టరా - మఱి కొట్టరా?

నీ కేమిరా, ఇంతగర్వమా? కొంచెమైనను పిన్నపెద్దలు లేక జాతినీతులు తెలియక వాడవారి కందఱికి తాచెడ్డకోతి వనమెల్ల జెరిచె నన్నట్లు నీవు చెడుటయేగాక శివశివయనియును శంకరా యనియును భజనజేయ ప్రేరేపించెదవా? యింకా, రెండుమూఁడు రోజులుగా నీవు అగుపడకుండుటయే కాక ఇతరులను వెంటబెట్టుకొని నాతో చెప్పకయే తిరుప్పంగూరికి పోయితివా? నిన్నేమి చేసెదనో చూడు. కొఱతవేయించి యెముకలు విరుగ తన్నించెద. ఊడిగపుమాలవానికి ఇంతపోతరమా? కొంచెమైన మట్టుమర్యాదలులేవు. ఇకనైనా కుదురుగా నుంటావా లేక తలారివానిచే కొఱతవేయించెదా?

నందు.— స్వామీ, నే నేమి చేయరానిపని చేసితినో? చేసి

లో నేచేయవలసిన పను లన్నియును చేసియే పో యితిని. స్వామీ, ఈజన్మము తరించుటకు తగినమా ర్గమైన ఆశివపరమాత్మను చూడఁబోయితిని గాని ఇఁక నే యపరాధమును జేయలేదు.

బ్రాహ్మ.— ఆహా, దురాత్మా, అధికముగ మాటలాడెదవా? మాలవానికి శివదర్శనమా? నీ వేమి బ్రాహ్మణుడవు కాదలచితివా? బదులుకు బదులాడెదవా, చేసినది తప్పనక? కావలసిన మీదేవుళ్ల పూజచేసికొంటే చాలదా? అది లేక చాలని కొడవకు మీవారిని ఆక్షేపిస్తివా?

రాగము - తాళము.

చిదంబర మేగపురా - వినరా - చిదంబర మేగపురా -
చిదంబర మేగిన - నుదమంగుడు వని - వదగెద వది నీజాతికిఁ దగునా ||
తప్పుతప్పు ప్రయత్నాలు - వేయకురా, నీ - కపటమంతయు నిటుఁ జూపకురా ||
నాపోవకు - నీవలను తెలియక - రాపాడుదు నాయెదుట నిలకు పో ||

ఇప్పుడు తెలిసియో తెలియకయో చేస్తివి. మన్నించెదను. నీసమాచారములన్నీ తెలిసినవి. మరల నీపై యెన్నడైనా యేమైనా ఖ్యాతము తెస్తే నిశ్చయముగా కొఱతి వేయించెదను. నిశ్చయము. పో. చిదంబర మనుమాట విడిచి దొడ్లో నామినకట్టుచున్నారే వారికి సహాయముగా నుండుపో.

నందా.— స్వామీ. నాపై నింత కోపించిన నిఁక నెట్లు? ఈదీను నింత కరుణఁ జూడ వేఁడెదను. నాయీయొక్క ప్రార్థన

నంగీకరించి పెద్దమనస్సుచేసి ఊరక దర్శనమాత్ర
మునఁనైన నన్ను కడతేర్చు మార్గము చూపి యేల
రాదా? ఎన్నిపాపములో యొనర్చి ఈలోకమున నీ
చండాలజన్మమెత్తినాఁడను. అయినను తమవంటివా
రియొద్ద సేవకుఁడ నైతినని సంతోషించెదను. తమ్ము
నాశ్రయించినందులకై నేను కడతేరు మార్గమును
జూపి తాము పుణ్యము కట్టుకొనరాదా? నే దీనుఁ
డను. అనాథను. నన్ను రక్షింపుఁడు. మీకిదే
మ్రొక్కెదను.

[అని సాగిలఁబడును.]

భార్య.— ఏమో పోతాఁడు. మనపనివాఁడు. మనకు సంతోష
కాలంలో వానికిని సంతోషం కలగనీయండి.

బ్రాహ్మ.— ఇవన్నీ మీసమాచారములు గావు ఊరకుండుఁడు.
అందువల్లనే పనివాండ్లు అణఁగిమణఁగియుండకుండుట.

రాగము : మోహన - తాళము : ఆది.

ఓరి నందా - నీవు చిదంబర మని యనఁ దగునఁటరా
పోఁ దగునఁటరా॥ ఓరి॥ సరియా—
నేరక యంటివి - నినువిడిచితి నిఁక
మరల పల్కెదను - నెట్టుదు - కొట్టుదు॥ నందా॥
చిదంబర మన విడఁగోరు - పద పో నాటుము నారు
మొలక లెత్తవలె కారు - మాటాడక యిఁక పోరా-పోరా॥ నందా॥

నందా, నీదుర్మార్గము లిపుడు తెలిసె. ఎదుట నిలువకు.
రేపుదయమున తూర్పుకయ్యలు నాటవలెను. వేప

చేనులు దుక్కి చేయవలెను. ఈయేడు వాన తక్కువగుటచే సర్కారుకు పైకముకట్టుటకు కూడ చాలినంత పండున ట్లగుపడదు. కష్టపడి పని చేయుము. పొమ్ము. నీతో నేను మాటాడలేను. నాకు వేరే పని యున్నది. నేను వెళ్లెదను. పో. పో. నీవు కుదురుగా నున్నావను సమాచారము వినువఱకు నీముఖము చూడను. నిలువకుము, పో పో.

[నిష్క్రమించును. యవనిక పడును.]

## ద్వితీయాంకము — ద్వితీయరంగము.

స్థలము : బ్రాహ్మణునింటి కూటము.

కృష్ణమ్మ.— ఏమమ్మా! సుబ్బలక్ష్మమ్మగారూ! పేరంట్రమంతా పిలిచయిందా?

సుబ్బ.— అయిందమ్మా! అయింది. ఏం పేరంట్రమోగాని పాడుపీడ?

కృష్ణ.— ఏమమ్మా కోప్పడుతారు? విశేష మేమి?

సుబ్బ.— విశేషానికేమి? ఎవరింట చూచినా అదేమియేడ్పో గాని మావంటి వైదీకులను చూస్తే యెగతాళి పరిహాసం. ఏందో మేమిచ్చిపెట్టుకొన్న దంతే. మీవలె మేము మహారాజులు కావలెనంటే అవ్తామా? అదేం మిడిశిపాటుతన మమ్మా! అట్లాబళ్లు తెలియక వస్తుంది? గడిచిబతికినవాళ్లెవరూలేరు. మహారాజులకుగాని బీదవాండ్రకుగాని ఆకటుపే ఆమానమే.

కృష్ణ.— ఏందమ్మా, సుబ్బలక్ష్మమ్మగారూ, అట్లా కోప్పడు తారూ? ఎవరేమన్నారో చెపితే కదా దేనికీ?

సుబ్బ.— అది కాదమ్మా! ఆ అరవనాళ్లపిల్ల, అభిరామి కూతురుండ్లా నాగు. అదేమి మిట్టిపడుతుందమ్మా ఇప్పుడేను. ఇంకా ప్రయోజనమేకాలేదు. మొగుని ముఖమెరుగదు. ఆ మొగునికేమో గొప్ప అములు

దారుపని అయిం దని కాళ్లు నేలపై నిలవడంలేదు. మిడిశిపడుతుంది. మొగునితో అ దేంకాపరం చేస్తుం దోగాని?

కృష్ణ.— పోనీండి, పిల్లది, ఊరోక్కండి. వాళ్లెవరో వస్తున్నారు. బాగుండదువింటే. ఇదిగో ఈసగడాలదండ. మీకో చీర ఉగ్రాణంలో పెట్టియున్నాను, కట్టుకోండి పొం డి. జాగ్రతగా రండి - వచ్చినవారిని కూచోబెట్టి తాంబూలం అదీ యివ్వవలసి ఉంటుంది.

(సుబ్బమ్మ నిష్క్రమించును. సరస్వతియు నాగమ్మయు ప్రవేశింతురు.)

సరస్వతి.— ఏమమ్మా, ఇంకా యేమీ సద్దు లేకున్నది. వేళకా లేదా?

నాగమ్మ.— మీకు అవసరం ఎక్కడన్నా పిలిస్తే చాలు. ఇంకా అస్తమానానికి రెండుగడియలున్నవి. దీపాలు పెట్టిన వెనుకనే కదా అంతాను?

కృష్ణ.— రండి రండి - సరస్వతీభాయమ్మగారూ, నాగమ్మగా రూ రండి - కూచోండి.

సరస్వ.— ఏమమ్మో- మేమే ముందు వచ్చినట్లున్నదే? ఇంకా ఆలస్యమా?

కృష్ణ.— పలుగురూ రావలెగదా ?

నాగ.— మఱి నేచెబితే, అప్పుడే తొందరపడి వేధించి పిలు చుకొని వచ్చింది.

కృష్ణ.— మామీద ఆమెకు అభిమానం.

సరస్వ.— ఎక్కడి దమ్మా కొత్త అడ్డిగ కొన్నారా యేమి?

కృష్ణ.— ఔను. మొన్న.

నాగమ్మ.— ఎంతే? బాగున్నది.

కృష్ణ.— ఎనిమిది వేలు.

సరస్వ.— రంగమ్మ మెడలోనిది పన్నెండువేలట గాని యింత శా గుంట్లేదు.

నాగ.— సరేగాని. ఆడబిడ్డ ఊళ్లో లేదా?

కృష్ణ.— ఉన్నది. ఏం?

నాగ.— ఉంటే అడ్డి గెక్కడిది?

[నారాయణమ్మ కనకమ్మ ప్రవేశింతురు].

కృష్ణ.— రండిరండి. నేడు మీరందరూ రావడం ఒకటి- కన కమ్మ రావడము ఒకటి. మొగుడు వెళ్లమన్నా డటే నిన్ను?

నారా.— మాయింటాయన్ను శిఖారుస్తే చెయ్యమని మూడు ఝామలనుండి శలపోరితే యిప్పటికైంది. మరీ యింక ఒకగడియకల్లా పిలుచుకొని వస్తానని చెప్పి వచ్చినా.

కృష్ణ.— పిలుచుకువస్తానంటే నీవ్వూ వెళ్లడమూ?

నారా.— ఔను.

కృష్ణ.— సరే. సరే. ఇద్దరూ యిప్పుడే పొండి. మీ యిండ్లకు నేనొస్తే పొద్దస్తమానాలూ వుండ వలె; మీరు వస్తే విభీషణా అంటూ అపుడే వెళ్ల వలె ?

సరస్వ.— సరే ఉన్నాండి. నీవు పంపితేనా, పంపకుంటేనా వారు వెళ్లడం?

[లక్ష్మమ్మ ప్రవేశించును.]

లక్ష్మమ్మ.— ఇదుగో నమ్మో నేనూ వచ్చినాను. అన్నీ అయిందేమో ననుకున్నాను. ఇంకా యేమీ అగుపళ్లేదే? అదేందే మకరం అట్లా కట్టించినారు రుక్మిణమ్మగారింట్లో పాన్పు ఎంత ముచ్చట ముద్దులు మూటగట్టు తున్నొండి.

నాగ.— దీనికి మాత్రమేమి? వంకరా? వారింట్లో అన్నీ రంగులతోటే - యిక్కడ అంతా తెల్లగా ధావళ్యం నిగనిగ లాడుతున్నది.

నారా.— పొద్దుపు తున్నదమ్మా!

కృష్ణ.— ఈవేళ గొబ్బిళ్లకు లక్ష్మమ్మ ఆరంభించవలెను.

లక్ష్మమ్మ.— నా కేమోనమ్మా - ఈవేళతలంటుకున్నాను, జలుబు చేసింది. నేను పాళ్లేను. నాగమ్మా, పాడవమ్మా.

నాగ.— మీరేమన్నా అనుకోండి. ఇదుగో నాకాళ్లు చూడు. నావల్లకాదు. అదీకాక యింట్లో నాకు తొందర. బిడ్డయేడుస్తుంది.

నారా.— అయితే - ఏమే సరస - నీబిడ్డకు ఏమేమి సొమ్ములు చేయించావే. రావలె రావలె అనుకుంటాను - తీరదు.

లక్ష్మమ్మ.— నీవలె వుందా? నీయింటాయన వలెవుందా? ఏమే?

కృష్ణ. సరే అందరూ అలా అంటుంటే ఏలాగే?

సరస్వ.— ఇదో కనకం, నీవు మౌనంవహించడం అంటే బాగుండ్లేదు. నీది మహాబింకాలే!

కనక.— ఒళ్లు నిమ్మళంగా లేదుగాని లేకుంటే యెన్నో పాటలుపాడుదును.

[సుబ్బలక్ష్మమ్మ ప్రవేశించును.]

సుబ్బ.— ఏందమ్మో, నూపాడు, నూపాడు అంటున్నారు. ముందు 'గౌరికల్యాణా' కానిండి-ఆవెనక సువ్వీదంచవలె. అవి వదలి అపుడే గొబ్బిళ్లా?

కృష్ణ.— నారాయణి - నూ కాని ప్రొద్దవుతుంది.

నారా.— మాయింటాయన యేమన్నా అనుకుంటారు.

కృష్ణ.— ఆయన్ను మేము పేరంట్రానికి పిలవ లేదులే. ఆయన రానూరాడు. కాని.

సరస్వతి.— వచ్చినా నేను చెబుతాకాని.

కృష్ణ.— ఇదిగో కనక. ఇంతేకదూ నీసహవాసం - సరే. పాడవే అంటే.

[నారాయణిపాడంగా అనుసరించుచు గొబ్బిళ్లు తట్టుదురు.]

కనక.— ఇక ప్రొద్దయింది. తాంబూలమివ్వండి వెళుతాం.

కృష్ణ.— ఏం. అప్పుడే యేం ప్రొద్దయిందే? యింకొక్క పాట కానియ్యవే, జంభాలు.

నారా.— పాడవే పాడు. ఇద్దరం ఒకటిగా పోదాం.

కనక.— ఆఁహాఁ ఆయన.

సరస్వ.— అదే మల్లాడిపోతావే మొగుడు మొగుడు అని?

మాకంతా మొగుళ్లు లేరా? కాపురం చెయ్యలేదా? పేరంట్రం కూడావద్దంటూడా? ఎప్పుడుచూచినా పక్కన్నే ఉండవలెకాబోలు?

నాగు.— పోనీలేవే. ఊరోంక. కానియ్యవే, ఒకచే. అంతటితో అందరూ పోదాం.

[కనకమ్మ పాడఁగా నితరులును అనుసరింతురు.]

నారా.— ఇక చాలునమ్మ. పొద్దయింది. శేపొస్తానులే.

కృష్ణ.— ఏమి, సుబ్బలక్ష్మమ్మగారూ? వీళ్లకంతా పసుపు కుంకుమ పెట్టి తాంబూలా లియ్యండి.

సుబ్బ.— [అందఱికిని తాంబూలములిచ్చును. ఎవరి దారిని వారు వెళ్లుదురు.]

కృష్ణ.— ఇక మనం లోపలికి వెళ్లుదాంరండి.

[నిష్క్రమింతురు.]

## ద్వితీయాంకము - తృతీయరంగము.

స్థలము : మిరాశీదారునిల్లు.

సాతాని. ఔనండి. పల్లికె శింగారిస్తేదాండి అందం. పెళ్లికిదా తగొట్టి శింగారిస్తిమే - ఇప్పుడు శామంతిపూలుశా నాచిక్కుతాంది - మనం శెయ్యకుంటే యింకెవరు చెయ్యపోతారండి.

భార్య.— ఔను - మనయింట్లో యిదివరకు పల్లకి ఊరేగింపు చెయ్యలేదు. అదిబాగుంది.

బ్రాహ్మ.— అన్ని బాగున్నవి గాని నాకేమో ఊరేగింపు యిష్టంలేదు.

భార్య.— మీకిప్పుడు మరీ రానురాను కాసుమీద కాంక్షపుట్టింది. ఊరేగింపొద్దు - వేడుకలు ఒద్దు - అంటూ, చిన్నప్పుడు మీకు మీయక్క ఉగ్గుపెట్టిందంటారు. నిజమే. ఆవుగ్గులో బాగా ఆమె గుణాలన్నీ నూరి పెట్టింది కాబోలు.

సాతా.— ఊరేగింపు లేకుంటే అందాయితి లేదండి; సూడండి, మనపూళ్లో ఎంతచిన్నయింటివాళ్లుగాని అమ్మాయి బుద్దిమెరిగిందంటే ఊరేగింపు చెయ్యనివారు లేరండి. మనయింట్లో చెయ్యకుంటే అదిశానా— నేను

చెప్పకూడదు. అమ్మగారి మనసుకు కొదువకూడ దండీ.

భాగ్య.— అమ్మాయికికూడా ఊరేగింపుకావలె నని యిష్టం వుంది. వచ్చినవాళ్లందఱు ఊరేగింపు చేస్తారా ఊరేగింపు చేస్తారా అని అడుగుతున్నారు. అదిలే కుంటే నాకు శానా అవమానంగా వున్నది.

ప్రొఫె.— సరేగాని. ఊరివాళ్లు వెయ్యిచెబుతారు. అవంతా మన కెందుకు? నాకు కాంక్ష అంటవే. ఆవూరేగింపు ఖర్చంతా యేదన్నా ఒకనగ చేసి అమ్మాయికి పెట్టు. ఒకచీర తీశియ్యి; ఒద్దనను. పెండ్లిలో ఊరేగింపు అంటే అదేమో చిన్నప్పుడు గనుక సాంగ్యంకూడా ఉంది సరే-అయినా అది నాకు యిష్టంలేదు. పెండ్లి పెండ్లి అని బోలెడు ఖర్చు. అనావశ్యకపు దంతా చేసుకుంటూ రావడం. అవి అంతా యేదన్నాలోకోప కారానికయినా ఉపయోగంగావలె. లేదా, మనం చక్కగా తిని అనుభవించవలె. పిల్ల సముద్రవూరే గింపు అంటే నాకేం బాగుండ్లేదు. అసలు ఈ మకరాలు గికరాలే నా కిష్టంలేదు. అమ్మాయికి మనసుకు కొదవకూడదనీ, ఆడవాళ్ల ప్రమేయమే గదా - ఇంట్లో నేగదా అని ఒప్పుకొంటిని.

సాత.— ఏమండి మీరు? ఇప్పుడిప్పుడు కొత్తగామాటాడ్తారు. ఒకే ఆశ్చర్యంగా ఉండాది. ఇవంతా వేడుకలండీ. వేడుక లేకుంటే ఏముండాదండీ. లోకంలో, మేళ

గాడనీ, దాసనంబీలని, సంగీతాలని, భోగంవాళ్లని అంతా ఆదేవుడు ఎందుకుపుట్టించినాడండి. ఆయా వృత్తులు జరగవలెనండి. మీరు వెనుకతీయకండి. మనయింట్లో గిరాకివిని, నేను శ్రీరంగంనుండి పెద్దపెద్ద గిరాకిలనంతా వుడిచేసి వస్తినండి మనయింటికి మించిందా? అమ్మగారికి, అమ్మాయికి మాకందరికి మనసుకు కొదవకూడదండి.

భార్య.— మీరేమిచెప్పినా వింటానుగాని, ఊరేగింపువద్దంటే నేను వినను, ఆడవాళ్లంతా అడిగిపోతారు. లేకలేక ఒకపిల్లకు వేడుకలుచెయ్యవలెనంటే ఇన్నికడగండ్లా. మీయిష్టం మీరేమన్నా చేసుకోండి. నాకక్కర లేదు; నేపోతాను. (అని కంట తడిపెట్టుకొనును.)

సేతా.— అమ్మా కన్నీళ్లు పెట్టకండి. అయ్యవారు యిట్లదా మొదట చెప్పేది. మీయిష్టానికి విరోధంచెయ్యరు. ఇదంతా చెప్పితేదా నేను కొంచెంఅడుగుతు నని.

భార్య.— మీఅయ్యగారుకష్టం. నాకష్టం. ఎట్లన్నా పోండి. నేపోతా.

[పోవును.]

బ్రాహ్మ.— (నిట్టూర్పు) హుం. సరి సరి రా. నీయిష్టప్రకారమే కానీ. ఏడవకు. ఎవరన్నా చూస్తే నవ్విపోతారు. (అని పిలుచుకొనివచ్చును.) ఏమోయ్ తిరువేంగ డత్తానయ్యా - పల్లకికెంతవును?

భార్య.— పల్లకి వొద్దు. గిల్లకివొద్దు. ఆడబిడ్డ అనేట్టు నావల్ల మీ కింతఖర్చెందుకు? నే వచ్చినప్పటినుండి మీకు అన్నివిధాలా ఖర్చులే. నేను పెద్దమ్మను. మీయింటిని తుడిచి వూడ్చేదానికి వొస్తిని.

బ్రాహ్మ.— అవన్నీపోని. ఏడవకు. ఊర్కో నీ కెట్లా కావలెనో అది చెప్పు; ఆడబిడ్డ చెప్పనీ యెవరు చెప్పనీ.

సాతా.— మరి. ముత్తెంపల్లకికి రెండువేలండి.

బ్రాహ్మ.— రెండువేలు!

సాతా.— అవునండి. అంతాముత్యాలపని, పూలపని, గెండర్యాలు. కొత్త కొత్తమాదిరీలంతా మా వెట్టివేంగడం అయ్యవారు చెప్పతారు, అట్టా శింగారిస్తామండి.

బ్రాహ్మ.— సరి. విధిలేదు కాని.

భార్య.— విధి లేదు, గిధి లేదు అని విసుక్కుంటూ నాకొసం మీరు చెయ్యవొద్దు.

బ్రాహ్మ.— ఇక నీవు వూరుకో — సరి, కానీవయ్యా.

సాతా.— తాంబూలం. అచ్చారం.

నౌకరు.— [ప్రవేశించి] స్వామీ, నందుడు, వచ్చి యున్నాడు. ఏమో చూడవలె నట. చాలా సేపటినుండి తొందర చేస్తున్నాడు.

బ్రాహ్మ.— వెధవ యెన్నిమాట్లు చెప్పినా విడువడు. సరి, రమ్మను.

[పాతానితో] ఇక నీవు పోవయ్యా. సాయంత్రం వచ్చి గుమాస్తావద్ద తీసుకోవయ్యా.

[పాతాని నిష్క్రమించును. నందుఁడు ప్రవేశించును.]

నందు.— స్వామీ,

ఉ॥ కోవిదులన్ మహీసురులఁ గూరిమి దాసులఁ గాచువారలన్
దేవతలన్ నిమున్ గదిసి దేశికు లంచును చేరినాఁడ నే
సేవగ నైన నావగయ దింకఁగ మాలనిపుట్టు వీడ నేఁ
బోవఁ జిదంబరంబునకుఁ బూనికఁ బుట్టిన యాస దీర్పఁడీ!

అతిల్లయంబలం బను చిదంబరమున కేగి ఆనటన సభేశుని దర్శించుటకు నాకున మతికుతూహలంబునఁ దహతహపడుచున్నది. ప్రభూ, ఏలాగున నైనఁ జూచిరాను నాకు సెలవొసంగవలయు. స్వామీ, ఇందులకు నే నెంతెయు కృతజ్ఞుఁడను.

బ్రాహ్మ.— నందా! ఏమంటివి?

రాగము : ముఖారి - తాళము : ఆది.

చిదంబరదర్శనమా - నీ వది - మది నెంచఁ దగునా ।పల్లవి। చిదం॥
చిదంబరదర్శన - మట బాపల కగుఁ
గాని యరానికులజుఁడవో - చండాలున కగునా!
అనఁబోకుమ యింకె - నిలఁబోకుమ యిట!
గుడిసెకు జేరన్ - దడయక పోరా॥ చిదంబర॥
సనకసనందన - మునివరు లరసిన
కనకసభేశునిఁ - గనుగొనఁదరమా
చననగునా - యట - కనఁదగునా యని
చనినల్లయ్యతోఁ - గొనియాడుమురా ॥ చిదంబర॥

నీకు చిదంబరదర్శనమా? నక్క యెక్కడ? నాక లోక మెక్కడ? అందనిమ్రానిపండ్లకఱ్ఱులు చాచెదవా? వెధవా! మాలవానికి చిదంబరమును మోక్షమును! ఎవరు చెప్పిరిరా నీకీ తెలివి. నీవు పూజింప తగిన దేవుళ్లు వేరు. కుదురుగా పనికిపో.

నందు.— నన్ను మన్నింపవలయును. ఆచిదంబరమును, జన్మములోపల నొకతడవయైన దర్శించినవానిపాపము లెల్లం దొలంగునంట. మఱి వేఱుజన్మము లేదని పెద్దలు చెప్పంగా విన్నాఁడను. కాన స్వామీ, నా కొక్కమారా తిల్లయంబలమును జూడఁబో నాజ్ఞ యొసంగరాదా? నే తమదాసుఁడఁ గానా? ననుఁ గడతేర్చు పుణ్యము తమకు రాదా? నాపైఁ దయ కింత కరుణ రాదా?

బ్రాహ్మ.—

రాగము - కానడా.

బుద్ధిచెప్పిన నీవు మూఢా గాదా నీ
విద్దెల నే నెఱుంగుదు నిఁక పోరా పోరా!
ముక్తియు మఱి భక్తియు మీ మాలలకేలా
సత్యము లావైభవంబులు మం బాపలకే!
హాస్యము మీఱినఁ దగలోఁ బాపం రాగా!
అద్దిర నీయీచేష్టలు మీవాడక వాడక
కద్దను మున్నెత్తునివగ నిటట వచ్చి
సుద్దుల వాడను నిల్పక ఛీ ఛీ పోరా!

ఎంతబుద్ధి చెప్పినను తెలియని మూఢా, నీపోకల నే నెఱుఁగుదును. భక్తియనియు ముక్తియనియు నడుగడుగునకు బల్కెదవే. ఆభక్తియును ముక్తియును మాలల కేదిరా? అది బ్రాహ్మణులకృత్యము కాదటరా? ఊరక ప్రేలక పొమ్ము.

నందు.— స్వామీ, ఉత్తమకులజు లగు మీరు మరల మరల ని ట్లనఁ దగునా ? అఖిలాండకోటిబ్రహ్మాండనాయకుండును,నిత్యానంద స్వరూపుఁడును సృష్టిస్థితిలయకారణభూతుండును నగు నాపరమేశ్వరునకు మాలవేఱు, మంగలి వేఱు, బ్రాహ్మణులు వేఱునా? తలిదండ్రులకు బిడ్డలయెడఁ బక్షపాతమా? ఈమాలతనమును, మంగలితనమును, ఈబ్రాహ్మణత్వమును జన్మమెత్తిన యనంతరము మనముగాఁ దెచ్చుకొనిన వ్యవస్థయే యనుట తమకుఁ దెలియనిదా? మాలని దేహనిర్మాణ పంచభూతంబులకు బ్రాహ్మణదేహనిర్మాణ పంచభూతంబులు వేఱా? ఇంద్రియవ్యాపారాదులు వేఱా? ఇవన్నియు తామెఱుఁగనివా? స్వామీ, ఆపరమేశ్వరుఁడందఱియెడలను సమానప్రవృత్తి గల్గినవాఁడు. ఏదో పూర్వజన్మపుఁ బాపశేషమున నీచజన్మ మలవడెను గాని ఆత్మ యొక్కటియే గదా? ఆపరమాత్మ యొక్క పరమాణుస్వరూపమే గదా మన మందఱమును. ఇట్లుండ తా మేల నాపై గికినుకవహించెదరు? ఒకరి

నౌకరు దూషించిన నది పరమాత్మను దూషించి నట్లేగదా?

ప్రాష్ట.— ఆఁహాఁ! నామాటల కేమరాడెదవా, మూర్ఖా? ఇంతటిగర్వమా? ఇక నిమిషమాత్రమున నీకు పట్టియుండు నాచిదంబిర భూతమును వదలించెదచూడు పలవా? నాకు నీతులుపదేశించెదవా? నాయెదుటనిలిచిన చూపు, నిన్నిప్పుడే బందికొయ్యవేయింతును; పొమ్ము. ఈపిచ్చిని కేల? ఇక నామాటల మఱువుము. పొమ్ము. పొమ్ము.

నందా.— స్వామీ,

ఉ. పిచ్చి కుదుర్చు మందొకటి పేరిమి నున్నది తిల్వకానలో
నచ్చటి యోగిశీలమున నంబను సేవసభేశుతాండవం
బొచ్చెము లేనిచిత్తమున నుల్లము పొంగిల సేవఁజేయఁగాఁ
బిచ్చి తొలంగు మున్న నటుపిమ్మట జీవికి ముక్తికల్గుఁగా.

రాగము - నౌరోజ్. తాళము - రూపకము.

పిచ్చి కుదుర్పను కందు నింపునందు సచ్చిదానందమందు,
అచ్చివచ్చునే - వేళే మందైన, నా - యొడలనొంట దనియెదనయ్యా.
భాగము వేఁగియుఁ బాటుపడి యనిసి పైరుచేసినట్టిది,
నేమముతో నలువ వామనులుగని యానందమొందినది,
సగజము నీసుకే యం దగ్ధమాని యూని యున్నది,
ఆగక నీవిఁక మఱియుగ్ధము సేవించి - రారా - పోరా - పోరాయనవయ్యా.

తమదాసుల కేదైన రోగము గలిగిన దానిని తాము కుదుర్ప నెంచవలదా? కనుక న న్నచటికిఁ బంపిన

నాకున్నయాపిచ్చిని కుదుర్చుకొని మరల తమ సేవకై వచ్చెదను. ఇంతమాత్రము, నాయందు కనికరముంచి. వరమును దయచేయుఁడు. మీకిదే వేయిదండములు.

[నమస్కరించును.]

బ్రాహ్మ.— [ఆత్మగతము] మంచిది. వీనిని బెదరించి చూచిన నుప యోగ మున్నట్లు అగుపడదు. సామవాక్యంబులఁ జెప్పి చూచెద. [ప్రకాశము] నందా! నీవు పరమ సాధువు, నాయెడ్డమహావిధేయత గలవాడవు. అంద ఱికన్న నెక్కుడుపనులు చక్కఁగా చేయువాడవు. నీ యందు నాకు అమితాభిమానము. అట్లుండ నీ విట్లు ముందు వెనుక లాలోచింపక, బౌగానుల నె ఱుగక చిదంబర మేగవలెననెదవే. అది తగునా? పెద్దలు చెప్పినట్లు వినవలదా?

చ. కదురుచు కంకి మూర డగు కట్టుకుఁ దూమెడు ధాన్య మానుగా
ముదమున నీదుహస్తమటు ముట్టిన మాత్రన పంట బంగరౌ
గద యని పల్కుచుండుదువు గర్వపు మాటల మాలవాడ నీ
వదివిడనాడి నేఁ దలచిదంబర మేగెదొ విఱ్ఱవీగకో!

నందా, వల దుడుగు మా ప్రయత్నమును.

నందు.— స్వామి, ఈనీచజన్మము పోయి మరలజన్మము లెత్తు చు చచ్చుచు చీకటియం దుండవలసిన ప్రమేయము లేక, సదా యీశ్వరసాన్నిధ్యమునందే యుండఁ దగిన మార్గముగదా నేఁ గోరినది? నాయందు ద యయుంచి న న్నేతీరున నైన పోనాజ్ఞాపింపుఁడు.

బ్రాహ్మ.—

చ. వలువదిగుంట లింకయును నారలు నాటవలెన్ మహేమిరా
విలయముగాను బుట్టె నొకవింత చిదంబర మేగుపిచ్చి నీ
వలనను బాగుగాదుగద వాయుదు నన్ను మనంబురాదు నీ
వలవికి మించినాఁడ వహహా యిఁక వాడఁ దలంగి పోవరా.

పోనిమ్మని ఎంతచెప్పినను వినకున్నావు. ఇవి యంతయు నీవుగాక నీయబ్బ చేయు నని యెంచితివా? పొమ్ము. ఎదుట నిలువకు, వెధవా. నీతో నేను మాటలాడలేను. పోపో. నిన్ను ఎచ్చటికిని పోనీయను.

[బ్రాహ్మణుఁడు నిష్క్రమించును.]

నందు.— రాగము - మోహన : తాళము - త్రిశ్రఏకము.

చిలుక బూరుగు చంద మాయెన్ - నాపలుకులెల్ల వట్టి వాయెన్
మాలవాడయె మోసమాయెన్ - తిల్లయంబలము మనుటయె పోయెన్॥
విడవటికై చల్లటాయెన్ - నా వేడికోలు నుత్తదాయెన్॥

నా యెన్నివిధంబుల వేడి కోలులును అడవిఁ గాచిన వెన్నెల యాయెఁగా? హాఁ దైవమా! నాకీమాల వాడయే మోక్షమాయెనా? చిదంబరము కఱవా యెనా? స్వామీ! నటరాజమూర్తీ! నను నీదరిఁ జేర్చికావాడవా! ఇంక నెన్నాళ్లిట్టి యంధకూపంబున నుండ నియమించితివో గదా! ఏమి చేయుదు! మరల వేడుకొందమన్నను అయ్యవారు లోనికి వెళ్లిరి. సరి యిఁక నాకు ప్రాప్తికాలము రాలేదు గాబోలు. దైవమును నమ్మి చెడినవారు లేరుగదా? ఆదైవం బెటు లేకపోవునో చూచెద. వాడ కేగెద.

నిష్క్రమించును.

## ద్వితీయాంకము - చతుర్థరంగము.

స్థలము : మాలవాడ.

నంద.— [చింతామగ్నుఁడై ప్రవేశించి.]

రాగము : జంఝూటి. తాళము - ఆది.

చిదంబర మేగక యుందునా - నా -
జాతము వ్యర్థము సేయుదునా॥ నే చిదంబర॥
భక్తియు మదియుఁ బొందిన దచట
సత్యంబుగ నా బొందిదియె యిచట॥ చి॥
ఆశయు నానంద మందుట యచట
క్లేశముపాశము పూనుట యిచట॥ చి॥

తుదకు నాగతి యిటులాయెగా, నే నెన్ని విధములఁ దెలిపి వేడికొన్నను, అందొక్కటియు నాతనిమనసు కరిగింపదాయె. నే నేమిచేయుదు? చేయఁగలుగుదు? ఆమహానుభావుని పూజింపని యీచేతులును, ఆదేవుని కొనియాడని యీనాలుకయు, భూలోక కైలాసంబగు నాచిదంబరమునకుఁ బోవని కాళ్లును, ఆలోకనాథుని దర్శింపని యీకన్నులును, ఆకనక సభేశుని గుణానుకీర్తనంబుల వినని యీచెవులును, ఆతిల్లయంబలుని మ్రొక్కని యీశిరమును, ఉండి యేమిప్రయోజనము? అయ్యో, నాగ్రహచారము నే మందును! ఈపాపపుశరీరంబుతో నేనింక నెన్ని దినంబు లుందును. ఈఘోరకృత్యంబులఁ జేయుచు నింక నెంతకాలమిందు మందుదును? మునివరులును

దేవతలు నెవరి మూలమున తరించిరో, ఆపరమేశ్వరుఁడు ఆనటనసభేశుఁడు, ఆశివకామసుందరినాయకుఁడు, ఆచిదంబరేశుఁడు, ఆకరుణాసముద్రుఁడు, ఆవరదాయకుఁడు, ఆనిత్యానందమూర్తి, నాపై ననుగ్రహించి నన్నొక్కదరిఁ జేర్చ, ఈబ్రాహ్మణునిమనసు నెప్పుడు కఱుఁగఁ జేయునో గదా? దైవమా, నిన్ను చూడఁజాల, చూడకుండఁజాల.

ఉ॥ ఎన్నఁడు తిల్లయంబలము నెన్నఁడు గోపురమండపంబులన్
ఎన్నఁడు తాండవేశ్వరుని నెన్నఁడు నే శివకామసుందరిన్
ఎన్నఁడు చూడఁ గల్గుదునొ యెన్నఁడు నేతరియింప నేర్తునో? -
అన్నియు నెన్నఁ డౌనొ మఱి యన్నటనేశుననుగ్రహంబునన్॥

నన్నెట్లు అనుగ్రహించి కాపాడుదువో, ఈజరాభారము నాకు లేకచేయుదువో? (దృష్టిసారించి) ఏల నే నిట్లు చింతించుట? శివునాజ్ఞలేక చీమయు కుట్టదందురు. కనుక నే నతనిని దర్శించు కాలము సమీపింపలేదు కాఁబోలు? కనుక నే మాయయ్యావారికి మనసుకరుగలేదు. రేపుదయమున నాయజమానుని మరల పోయి వేడికొందును. ఆర్ద్రోత్సవమని జనులందఱును వెళ్లుచున్నారు. మహావిశేషమఁట. అదిజూచిన నెప్పుడు నీశ్వరసన్నిధియందుందురఁట, పోయెద. నేఁడు నేనాచరింపవలసిన కృత్యములఁ జేసి రేపేబయలు దేరుటకు సంసిద్ధుఁ డనయ్యెద.

(నిష్క్రమించును.)

## ద్వితీయాంకము - పంచమరంగము.

స్థలము : బ్రాహ్మణునియిల్లు.

బ్రాహ్మణుఁడు, కృష్ణమ్మ, అక్కురంగమ్మ, శేషయ్య ప్రవేశము.

బ్రాహ్మ.— ఇందులకే మంటావు?

రంగమ్మ.— ఎందుకే మనేది? వాడు పోయిందే పోకలా? ఎంత మాత్రము సరిపడదు.

శేషయ్య.— మీరు చెప్పేది నిజమైనమాట.

కృష్ణమ్మ.— మనపిల్ల క్షేమం మనం చూడవలెనా వద్దా?

శేష.— ఆఁ అదిగో ఆయోచన చేయండి. నూఱుసంవత్సరములైరు. మన అమ్మాయి ఆగర్భశ్రీమంతురాలై అన్నీ రాజసుఖాలు అనుభవించి అక్కడ కష్టపడే విషయం యోచించవలె. అల్లుణ్ణి సుఖపెడితే కూతురు సుఖపడగలదు.

బ్రాహ్మ.— అయినాగాని, మీరు చెప్పేమొత్తం యెక్కువ. ఇప్పటికే అమ్మాయికి నగలకు 25 వేలైంది. తూగుమంచం, వెండి మొఖమలుపరుపు, ఒకటికి రెండు పరుసల సామానులు. వెండి సామానుల వరుస ఒకటి. బొమ్మసామానులు వగైరాలు, చీరలు, రవికలు అంతాకలిసి అయిదారువేలకు పైనే అయింది.

శేష.— ఇంతైనప్పుడు వారట్లడిగేది బాగుండ్లేదు. అంతా

వారికే గదా చేరుతుంది. ఈయడిగేది న్యాయం గాదు.

రంగ.— ఏమి? అంతా ముప్పైవేలైందా? బాగుంది బాగుంది. ఆలుమొగుడు గుసగుస లాడుకొని, ఏమీ లేదు ఏమీ లేదు అని ముప్పైవేలైందా? బాగైంది కాపురం? ఎవరుచెప్పిరిరా యీ తెలివి?

బ్రాహ్మ.— అక్కా, వూరుకో, నే వెనుక చెబుతాను.

కృష్ణ.— గుసగుసలాడి నే నేమిసొమ్ములు చేసికోలేదు. నాపుట్టింటికి పంపలేదు. మనయింట్లో పుట్టినపిల్లకే. అదే గనక మొగవాడై వుంటే?

రంగ.— సరి, యేమైనగాని. అట్లయితే యిప్పటివరకు ఇచ్చింది చాలును. పెండ్లప్పుడు పెదబావమన్న సొమ్ము పెట్టకనే పోయిరి. పదిచుముత్యాలు మరీ అధ్వాన్నం. మాయింట్లో వీధివూడ్చేదానికి మే మిచ్చినంత చీర కూడా లేదు. పెండ్లిలో వంటవాని కిస్తాము మేము ముప్పైనలభైలదోవతి. ఇంతగొప్పవాడు పెద్దమిరాశీదారునింటి పిల్లనుచేసుకొని గృహప్రవేశానికి ఆలుమగడు శుభంగావస్తే పట్టుమని తుదకు నూరు వరహాల చీరదోవతులు కూడా లేదు. వారిభవిష్యనూర. 10 వేలట, 20 వేలట! బేరం చేస్తారు, సిగ్గులేక. చాలుచాలు. లేచిపోవయ్యా, పో, మహా పుధ్యస్థం చేయవచ్చినావు!

కృష్ణ.— వారుచేశిందానికి యీయనమీాద కోపపడితే నె

ట్లా? వారివారి శక్త్యనుసారం వారిస్తారు. దాని
కంతా మన మాక్షేపిస్తే బాగుండదు.

శేష.— ఈపూర్వోక్తులు నాకు తెలియవు. మీరుకోపపడ
కండి. కొంచె మోర్చుకోండి. ఇప్పటికే వారింటిమీ
ద నలుగు రాడుబిడ్డలు చెడిచేరినారు. తండ్రి లేడు,
తల్లి వెఱ్ఱిబాగులది. ఐవు తప్పివచ్చినవారిని నలుగురి
ని పోషించవలసిన భారం వీడిదాయెను. ఆవెనక
చదువుకావలె. సంసారం కావలె. వచ్చేపిల్లకు తగి
నట్టు వారక్కడసగపరా చేసుకుంటే గదా?

రంగ.— సరే- నలుగురు ఆడుబిడ్డలా? బాగుంది. ఆముండల
కంతా మాయింటి డబ్బేకావలెనా? బుద్ధిబాగు
న్నది. మాపిల్ల కాపురం చేయకుంటే మానిందిగాని
ఒక్కరాగి దమ్మిడియయినా యియ్యాము. మాపిల్ల
మాయింటనే ఉండని. చెట్టుకు కాయ బరువు
లేదులే.

వాశిష్ట.— అక్కా, నీమాట బాగుండలేదు. పెద్దది చెప్పతగిన
మాటగాదు. ఆడవాళ్లు మొగునితో కాపురం చేయ
తగినవాళ్లు. నీవనరద లన్నట్లు రేపు కాపురంచేస్తూ
కష్టపడేటప్పుడు మీరిట్లాచేస్తిరో. నాకాపురం కూ
లిస్తిరో అని అనుకోకుండా వుండేదారి చూడవలె
చూడు.

కృష్ణ.— అదేమి రంధోగాని నాఅదృష్టంవలెనే ఉండవలెనా
దానికిని?

రంగ.— నీకేక్షేమిందే. ఇంకా ఇంతకన్నా కనాకష్టంగా వుండ వలశిందానవు. మాఅమ్మపుణ్యం కట్టుకున్నది.

కృష్ణ.— ఇంతకన్నా కనాకష్టం యెవరికీరాదు. అంతమట్టుకు ఆయన న్యాయం చూచి నడిచేందువల్ల యీలోకం లో ఉండవలిశివుందిగాని లేకుంటే యేదన్నా నూ యోగోయో ఒకటిచూచుకోవల్సిందే.

బ్రాహ్మ.— అక్కా, యెన్నిమారులు చెప్పినా నీవు ఊరుకోవు. లేనిపోనివ్యవహారం పెట్టుకొని చీటికి మాటికి తగ వులా? ఎక్కడ చూచినా, ఆడుబిడ్డపోరు ఆడుబిడ్డ పోరు అని అవమానంగా. ఆయనేమనుకుంటాడు. ఆయన పనియేమో అది యోచింతాం చెప్పు.

శేష.— అమ్మా, పెద్దదానవు, నీకు తెలియనిదిలేదు. కోప పడకు, అన్నట్లు. మనపిల్లక్షేమం అల్లునిచేతిలో వుంది. ఆడుబిడ్డ వుడితే ఒకరిచేత పెట్టవలశిందే గదా? ఇంట్లో వుంటే నలుగురు అవమానంగా అనుకుంటారు,

రంగ.— సరి. నీవు ఒకిదవు లేవుగదా అనుకున్నాను. నీవ్రా దాన్ని చేరినావు. ఏమ్మదు రాచిందో? ఆడుబిడ్డల పోరూ! సరే, యికమీద ఆడుబిడ్డలపోరు లేకుండు రులే. ఏపీడ ఎట్లాపోతే నాకేమి?

[అని చివాలున వెళ్లును.]

కృష్ణ.— అందువల్లనే నేను మీయిష్టప్రకారం చేయండి అనడం. ఆమెను పిలిస్తే యేదో ఒకతగువేకాని.

బ్రాహ్మ.— ఏమండీ. ఇదిగో ఈవిషయంలో నాకేం తోచలేదు. మీరెట్లా చెపితే అట్లా చేస్తానండి.

కృష్ణ.— అంతా ఆయన చేతుల్లో ఉంది.

శేష.— [ఆలోచించి] మీకిష్టమైతే నాఆలోచన వినండి. మీఅక్కగారు చెప్పేది సరికాదు. పిల్లవాడంత మొత్త మడిగేదీ సరికాదు. ఈవిషయంలో ఆపిల్లవాడు మేనమామ సలహా వింటుంటాడు. ఆయనకు కొంచెం పైకం కనాలాకనుక ఆయనచేతికి యేదన్నా ఒకటో రెండో తగిలిస్తే అన్నీ కుదురుతుంది.

బ్రాహ్మ.— అది నాకిష్టం లేదు. ఆయన అసాధ్యుడు. చేతికి వచ్చేవఱకు ఒకవిధం- ఆవల యింకోవిధం.

శేష.— నామీద మీకు నమ్మకం ఉంటే అది చెయ్యండి. ఆయనమేమైనా అట్లు విరోధిస్తే నన్నే మనిఅడగండి.

కృష్ణ.— అది బాగుంది. అట్లా చేతురు?

బ్రాహ్మ.— అప్పుడు ఆడుబిడ్డలు ఊరుకుంటారా ?

శేష.— వారిదఱును మేనమామ యెట్లుచెప్పిన అట్లు. మీరు యోచించవద్దు. ఈయోచన చేయండి.

బ్రాహ్మ.— (యోచించి) సరే కానీండి. ఈకల్యాణము మేమో నాకేమాత్రము నచ్చలేదు. అట్లు వారికేమైనను సహాయము గావలసియుండిన ఏదేని సహాయము సుపుష్కలము చేయుచుండెదను. అతనికి విద్యాభివృద్ధికిగావలసినంత ద్రవ్యసహాయము చేసెదను. కాని ఇట్లు నిర్బంధించిన నెట్లు?

శేష.— సరే గానీండి. మీ రనునది చక్కగానే యున్నది. అయినను మనపిల్లసుఖమును చూడవలసినది మనము ముఖ్యము గదా ?

ప్రాజ్ఞ.— అట్లని మీరేమి యీకన్యాశుల్కవరశుల్కములను ఆదరింప వలయు ననెదరా ? ఇందువల్ల లోకమున నెందఱికి కష్టమో అది యోచన చేయండి. ఈదుర్మార్గములు నిలిచిననే గాని మనము వృద్ధికి రానేరము. ద్రవ్యవంతులేదో యొకవిధముగ చేయుదురనుకొందము. బీదలగతి యేమి కావలెను? ఎట్లయినను పైకమిచ్చి తీరవలెనా? అల్లుండ్రు మూర్ఖము చేయడం. ఇచ్చుటకు శక్తి లేక వీరు వల్లకా దనడం. ఈయిరువురిమధ్యను ఆడుపిల్లలు కష్టపడడం - తుదకు ఏదో ఒకవిధముగ అన్యాయ మరణమునకు లోబడడం. మనసంఘమున కెక్కడ నున్నదండీ యభివృద్ధి ?

శేష.— మీరు చెప్పే న్యాయములన్నీ యొప్పుకొనదగినవే నండి. కాదనను. అయినా మనపిల్లక్షేమం మనం చూడవలెనా వద్దా ?

ప్రాజ్ఞ.— అట్లయినను నేనీవిషయం ఆలోచించి చెప్పుతాను. మీ రెక్కడికీ పోకండి. మనయింట్లోనే నిలువండి.

శేష.— ఆహా, అట్లే.

[నిష్క్రమించును.]

[బ్రాహ్మణుఁడు ఆలోచనామగ్నుఁడై యుండును.]

నౌకరు.— [ప్రవేశించి] స్వామీ, నందుఁడు వచ్చియున్నాఁడు.

బ్రాహ్మ.— ఏడీ రమ్మను.

[నందుఁడు ప్రవేశించును.]

బ్రాహ్మ.— ఏమిరా నందా! ఉదయాస్తమయములు నీపోరు పెద్దదైనది. మరల నేల వచ్చితి విందు? ఉదయముననే యేల పనికి పోలేదు? మరల నీకేమైన చిదంబరపు పిచ్చి పట్టినదా. వదలించెదను.

నందా.— స్వామీ,

రాగము : బ్యాగ్. తాళము : ఆది.

ఆరుద్రోత్సవ - యభిషేకంబులు - రానున్నవి యయ్యా
అరటపెట్టక - యూరట కొకపరి - పోయి రమ్మనవయ్యా ॥
నేల నడుగులిడ నేర్చినదాదిగ - మిమ్మె కొల్చితినయ్యా
కాలపాశబద్ధునిఁ గాఁకిను - కాపాడుండయ్యా ॥
రేయుంబవలు మీరక్షణమున నే - రాజిల్లితినయ్యా
హాయిగాను సద్గతిఁ జెందరయని - పోయినప్పనయ్యా ॥
మే మున్నపుడే చిదంబర మొకపరి - కనిరావలెనయ్యా
హీనుఁ డ ఖ్యు నామన మాసించెను - పదములఁ బడుదునయ్యా ॥
దిక్కెఱుంగని దీనుండను నే - దీవింపుండయ్యా
దక్కెఁపుఁడు గర్వం బంధునికిని - దిక్కుఁ జూపరయ్యా ॥

చిదంబరమున ఆరుద్రోత్సవము జరుగఁ బోవుచున్నది. ఒక్కతూరి పోయివచ్చుట కనుమతి నిమ్మవలయు నని వేడుకొందును స్వామీ. నేను

తల్లిగర్భమున పుట్టినదాదిగాఁ దమయొద్దనే బానిసనైయుండి యేయపరాధమును చేయక వినయవిధేయములతోఁ బనులఁ జేయుచుండినది తమకుఁ దెలిసినదే గదా. అట్టి నన్ను దయయుంచి చిదంబరమునకేగిరా ననుగ్రహించి యాయముని బాఱినుండి కాపాడ వేడుదు. మహాప్రభూ - యీపాటి యనుగ్రహింపవలయును; మీకుఁ గోటినమస్కారములు.

రాగము : ముఖారి. తాళము: ఆది.

బ్రాహ్మ.—
ఆవుదినెడి యధమా నీకు నారుద్రోత్సవమా
ఆవేషం బెచ్చట నేర్చితో యవల తొలఁగిపోరా
పందిదినెడి పలవా నీకు నందిసేవయటరా
అందఱు నగుదురు చందం బెఱిఁగిన సందడిలేకపోరా
పిల్లికి పెండ్లియును మఱి నత్తకు నాగవల్లి
చెల్లాటం బిఁక నాడకుపోరా. కల్లగాఁడ, మూఢా.

గొడ్డుగోదల కోసి తినెడివారికి ఆరుద్రోత్సవమా? నీచా, ఇక నామాటయనక యెదుట నిలువక పో. చిదంబర మట ఈశు డట. నీకు ఈశ్వరుడు దర్శనమిచ్చుటకు అంత కాచుకొనియున్నాడా, ఇంతకన్న భక్తులులేరని? చాలు నిక నీవంచకపు మాటలు. ఎవ్వరైన వినిన నవ్విపోదురుగాని. కుదురుగా నా చిదంబర మనెడి మాటల మఱచిపో పొమ్ము. మఱి యొకమారు ఆమాటందువేని నాలుక గోయింతును పొమ్ము.

నందు.— స్వామి, తమవిధేయుఁడను. తామేమి చేయుమన్నను సరే. ఏమి చేసినను సరే. నాముస్సున నాటియుండు నాపరమేశ్వరుని చింతనంబు విడువదు. చిదంబరద ర్శన కుతూహలమును పాయదు. పాయదు. పాయ నే పాయదు, స్వామీ.

బ్రాహ్మ.— మూర్ఖా, నీవెన్ని మాయమాటలాడినను నేను నమ్ము దు ననుకొంటివా? ఎంతచక్కెరపాలు పోసి పెంచిన ను పామునకు విషమును వేమునకుచేదును పోవునా? అట్లే నీవెంతయీశ్వరుని చూడవలెనని మాయవి ద్యల చేసినను నీకీజన్మము వదలుటయు, అతనిదర్శ నము లభించుటయును లేదు. వృథాప్రయాసవలదు. నన్నికతొందర పెట్టకు, పొమ్ము.

నందు.— స్వామీ, తా మెంతచెప్పినను నేవిన్నవించుకొను నదంతయుఁ జిదంబరమునకుఁ బోననుమతికోరుటయే గదా. ఇతరవిధముల నే నేమిమాయఁ జేసితి. నా యందు గనికరించి మన్నించి మానతిండు.

బ్రాహ్మ.— ఓరిమూఢా! ఎన్నిచెప్పినను నీ వింకను నీమూర్ఖ ము మానవుగా? ఎవరియొద్దరా నీ నక్కవిన యములు? ఇట్లు పండ్లిగిలించిన ఏమటి నిన్నూరక పోనిత్తు ననుకొంటివా? చిదంబరం చిదంబరమ్మని కూయుదువే? దాని యర్థమేమైన చక్కగా తెలి సినదా నీకు?

సుందు.— సర్వము తెలిసినతమ కింక నే నేమిచెప్పఁగలను? అగ్రవర్ణమున బుట్టినతా మట్లనుట యుచితముగాదు. ఇది దైవములేదను నాస్తికులు చేయవలసిన వాదముగాదా? స్వామీ, ఈయొక్కమాఱుమాత్రమునన్ను కనికరించి రక్షింపవలయును, ప్రభూ.

ప్రొస్పె.— నీ వెన్ని చెప్పినను వినక నాకతికష్టము తెచ్చిపెట్టెదవు. మంచిది. నీవన్నట్లు నీ కంతభక్తియుండిననీ కయ్యయంతయు చక్కగా పండి కోతకు సిద్ధమైన తర్వాత ని న్నంపెదను. అంతవఱకు నాయొద్దకు రాకుము పో.

[లోనికి వెళ్లును.

సుందు.— చిత్తము. చిత్తము. [అని కొంచెము సంతోషముతోను యోచనతోను వెళ్లిపోవును.]

శ్రీరస్తు.

# నందనిచరిత్రము.

## తృతీయాంకము - ప్రథమరంగము.

స్థలము : ఊరిబయట పొలములయొద్ద.

[నందుఁడు చింతిల్లుచుఁ బ్రవేశించును.]

**నందు.—** కడ కిన్నిదినఁబులకు నా మొర లానటరాజమూర్తి చెవినిఁ బడినవి. కనుకనే నాయజమానునకు నాపైఁ గరుణ కలిగినది. నేదున్న చేలన్నియు చక్కఁగ పండి కోఁతకు సిద్ధమైనయనంతరమైనను పంపెద నని చెప్పెనుగదా. తుదకు కోఁతకువచ్చిన వెనుకనైనను బంపునుగదా! ఇఁక కోఁతకువచ్చు టెన్నఁడో? నే నా యారుద్రోత్సవముఁ జూచు టెన్నఁడో? ఇది మార్గశిరమాసముగదా? ఇప్పటిపై రిఁక కోఁతకు వచ్చుటకు రెండునెల లగును అప్పటి కుత్సవము లయిపోవుటయే గాక, అయ్యవారికి మరల నేమి బుద్ధిపుట్టునో యెఱుఁగను. దైవమా, చేతి కంది నోటి కందనీయవా? నన్నిట్లు శోధింప నగునా? ఎంతకాలము నేనీ నీచజన్మముతో నుండునది. అయ్యో! యిఁక నేయుత్తరవర్ణజన్మము కలిగి యుండినను నిన్ను దర్శించుట కయ్యవారి నింతగా వేఁడు

కొనవలసిన యక్కఱ లేకుండును గదా? నేటిదిన మనుగ్రహించిన వాక్కును మఱువకుండునట్లయినఁ జేయవా? సర్వత్ర నిండియుండు నీవు నామనం బరసి నను దయఁజూడవా? తండ్రి, ఇందలియొక్కొక్క యుగమును నొక మహాయుగముఁగా నున్నదే? నిన్ను నేఁ జూచు టెన్నఁడు? నీపాదసేవఁ జేయు టెన్నఁడు? ఈజన్మము పీడు టెన్నఁడు?

రాగము: నాదనామక్రియ.

పడఁగలనా పుడమిని నే - పడఁగలనా యిడుముల్
పడినవిఁగే చాలును - నే - కడునొచ్చితిఁ గడకన్
ఎడఁదను నీయడుగుల నే - నెడఁబాయక యిడితిన్
కడువడి నీకడఁ జేరుప - తడయే పడముడి నన్.

కడుకొని పాపములను హరి - యించెడు దినమణివే
కడయూరన్ గాలునితాచిన ధణిధ్మమణివే.

జడదారులనుడులన్ హరియించిన చిన్మణివే
పడిఁ జిత్సభలో వెలసిన - నవమణి సురమణివే! నటనశిఖామణివే.

(అని మూర్ఛపోవును.)

[ఒకక్షణమునకు తటాలున తెప్పరిలి లేచి] ఎవరది నన్ను లేపినది? కోఁతకు సిద్ధమైన దనియు, చిదంబరమునకు రమ్మనియు? కలవరమా? లేక నిజమా? (నలువైపులుచూచి) నిజము, నిజము. నిశ్చయముగా పైరు కోఁతకుసిద్ధమైనది. ఆమెను. కుప్పలు

వేసియున్నవి. నేఁడు నేను పావనుఁడనైతి. నాజన్మ మీడేఱెను. భగవంతునకు నాయం దనుగ్రహము పుట్టెను. నామొఱలు వారు వినిరి. అల్లదిగో. నన్నెవరో పిలుచునట్లున్నది. [మూర్ఛ] ఆఁ ఆఁ అదిగో! నాదేవదేవుఁడు నాపరంధాముఁడు, నా భావమూర్తి నన్ను గమ్మని పిలుచుచున్నాఁడు. తండ్రీ, ఇదే మ్రొక్కెద. వచ్చెద. [అని పరుగిడి కాలు జాఱిపడి లేచి చూచి] ఏమాశ్చర్యము! ఆకనకసభేశుం డగుపడి రమ్మనినది కలయా? కోఁతకుసిద్ధమైనదియు కల్లయా? మతిభ్రమయా? (కలయఁ జూచి)

గేయము : రాగము : ఆనందభైరవి.

విరిసి కెంజడలాడ - జడల చందురుఁ డాడ చంద్రవదనంబునాడఁ
గరకంఠ మొగియాడఁ - గెరలిభుజములునాడఁ - గరములునుగరమునాడ
అరతి కెంగౌనాడ సురలియూరువు లాడ - నూర్ధ్వమైచరణమాడఁ
గరమున డమరువాడఁ - గరిచర్మ మల్లాడఁ - గర్ణకుండలము లాడ
నురగకంకణ మాడ - సురమువిరివిగ నాడ - నరకపాలంబు లాడఁ
గరణమున ధిమ్మి, తక ధిమ్మి, తద్ధిమియనఁ - గింకిణుల్ కిణకిణా డఁ
బరిగణము సురగణము శరణమని-గణముకొని-పలఁచి తాండవము లాడ.
యుగంధర, దిగంబర, చిదంబర నటేశుఁడే. చిత్స్వరూపానందుఁడే.

ఆతఁడు నాకు దర్శనం బిచ్చినదియు నిజమే. నిజముగా నా నటనేశ్వరుఁడే—(యోచించి) యజ

మానుడు కుప్పలు వేయఁగనె సెలవిత్తు ననెఁ గదా. అట్టికార్యమెట్టికాలమునకు సాధ్య మని న నారోదనంబు లాయీశ్వరుండు విని యిట్టి కార్యము చేసెను. కనుక నేను సెల వడిగి యే రావలయు నని స్వామియాజ్ఞ. అట్లే చేసెద. పోయెద.

[నిష్క్రమించును.]

—

# తృతీయాంకము - ద్వితీయరంగము.

స్థలము: మిరాశిదారు నింటి ప్రాంగణము.

బ్రాహ్మణుఁడును, నందుఁడును ప్రవేశింతురు.

రాగము : వరాళి - తాళము, ఆది.

బ్రాహ్మ.—

నందా - నీచంద - మదియేఁద - మతిహీనమాయెరా.
డెంద మేలమందమయ్యె ముందు నీకు మందుఁడా
విందువా నామాట లింక నందుఁ బోవకుందువా॥ నందా॥
చిత్తనఁగ నకలువ్రాయుట కాదా
గుత్తవ్రాయు నప్పు డది చూడలేదా
అంబరం బాకాశంబు గానలేదా
చూపులేదు రూపులేదు చూడరాదా.
భక్తియంచు వ్యక్తియంచు ముక్తియంచు మూర్ఖుఁడా,
రక్తిలేని మాటల నవ్యక్తిఁ బలుక నొప్పునే
బలె, సెబాస్, బేష్, మంచిది.
వహవా, బాగాయె, బాగాయె॥ నందా॥
ఖ్యాతిభాతి నీ వీరీతి పండ్లిగిలించెద వేమిరా
జాతిని దైవం బటంచు మది నెంచు టేలరా
నీతిలేక నీ వదేల గోతినిఁ బడుదువురా,
నీచేఁత లెల్లజాతివారు లాఁతిగాఁ దలఁపరా
భీతిలేక బూదిపూసి కూఁత వేయుచుండినన్
రోఁతగా నీమాటల్ పరంజ్యోతియు నీమూతియు॥ నందా॥

బ్రాహ్మ.— ఇప్పటికైన దెలిసినదా చిదంబర మనగా పట్టిదని యు దైవము గైవము అంతయు మనముగా చేసిన కాయియనియు, అవన్నియుపూజించుటయుంచిదిగా దనియు నే జెప్పినవంతయు—ఆఁ అదిగో నిన్నిపుడు చూస్తే, ఆచిదంబరమనే పిచ్చివదలినవాని చందముగా నున్నది. నిజమేనా? ఇక నామాట లనవుగదా?

నందు.— స్వామీ, నిజముగా నా కాపిచ్చి యింకను కుదుర లేదు. అది చిదంబరమున కేగి యాకనకసభేశుని దర్శనమాత్రముననే గాని కుదురదు. కాని, స్వామీ నేఁబండించు చేలలోనిపైరంతయు చక్కగా బండికోఁతకు సిద్ధమయిననేగాని నన్ను చిదంబరము నకుఁ బంప నని యంటిరిగదా. అదేతీరున, తాము దయచేసిచేలను వచ్చి చూడఁ బ్రార్థించుచున్నాను. తమయిష్టానుసార మవి కోఁతకు సిద్ధముగా నున్నవి.

బ్రాహ్మ.— నిజమేనా? నమ్మవచ్చునా? ఎట్లుసిద్ధ మైనది? తెల్లవారులోపల నింతటి విశేషమాయెనా?

నందు.— వాస్తవము; తమదాసుఁడ నబద్ధమాడను.

బ్రాహ్మ.— ఎవరురా అక్కడ?

నౌకరు.— (ప్రవేశించి) స్వామీ, ఏమియాజ్ఞ?

బ్రాహ్మ.— ఈనందుఁడు చేయుచేలన్నియు చక్కగాఁ బండి కోఁతకు సిద్ధముగానున్న వేమో చూచిరా.

నౌకరు.— చిత్తము.

[అని వెళ్లును.]

బ్రాహ్మ.— మంచిది నందా. నీమాటలు కడునద్భుతంబులు. నాకేమో నమ్మతగినట్లు లేదుగాని, నిన్నటిదిన ము పాలుబట్టియుండిన కంకులన్నియు నీయుదయ ములోపల ముదిరి పండి కోఁత కెట్లుసిద్ధమైనదిరా? నన్నేమఱించెదవా? అబద్ధమయ్యెనా నీవిక బ్రతకవు.

నంద.— స్వామీ! వాస్తవము. నాపాలిటి యీసభాపతి న న్ననుగ్రహింప నెంచి యటుచేసి, నాకు రాత్రి స్వప్నమున నివేదించి, తమ్ము ప్రార్థించి, సంగతి నెఱింగించి సెలవు గైకొని తన్ను దర్శింప రమ్మని యాజ్ఞాపించెను.

[నౌకరు ప్రవేశించును.]

నౌకరు.— స్వామీ! పోయి చూచితి. ఊరివా రందఱు నాశ్చ ర్యముతో చూచుచున్నారు. ఇదేమో దయ్యమో! భూతమో! యిట్లు చేసియుండు ననియు ననుకొను చున్నారు. కొందఱది నందుని నిజమైన భక్తియే

యనియు ననుచున్నారు. ఉండే ఱిరు జూచిన ఈతీరుగా నున్నది. స్వామీ! మన మేడ నెక్కి చూచిన దాని నిజము తెలియగలదు.

బాలిష్ఠ.— అటులనా సరి. వెళ్లి చూచి వచ్చెదను.

[వెళ్లును.]

---

## తృతీయాంకము - తృతీయరంగము.

స్థలము: మిరాశిదారునింటి ప్రాంగణము.

బ్రాహ్మణుడు ప్రవేశించును.

రాగము: నాదనామక్రియ. తాళము. మిశ్ర ఏకము.

బ్రాహ్మ.—

నందా నీశివభక్తిక్ - మందుడనై కాననైతి నవ్య క్తిక్
కొంటివి సిద్ధుడై ముక్తిక్ - దానికంటె ననుకొంటి నెల్లశాస్త్రోక్తిక్
వేదశాస్త్రంబులయుక్తిక్ - నీవు బోధించియు నరయలేనైతివ్యక్తిక్.

నందా, నీవే పరమభక్తుడవు. మహానుభావుడవు. నీవంటి యోర్పరి నే నెందును గనను. నీభక్తి నెఱుగక నిన్ను చాల బాధలబెట్టితి. మనసు నొప్పించితి. నన్ను క్షమింపుము. నీవంటివాడు నాకు దాసుడగుటచేత నే కృతార్థుడనైతి. నాజీవము తరించినది. నీ కిదె యనంతకోటి నమస్కారములు.

రాగము : నాదనామక్రియతాళము.

నందు.—

స్వామీ మీరు నాయందర్ ప్రీతిచే నీరీతిం బల్కితి రందుక్
కొందు మీవలననిందు స్వామీ - ఎందు నెనలేని యానంద మిప్డు.

స్వామీ, మీరు నన్నేమి చేసితిరి? నాపూర్వపు పాపము తమ్మునాకు సెలవీయకుండగం జేసె. ఇప్పటి

కదితీరినది. తమకనుగ్రహము పుట్టినది. ఆనటనసభేశుఁడునాచిత్తమును శోధింపనెంచి తమమూలముగ నట్లుచేసె. వారి కనుగ్రహము పుట్టినది: తమకును.

రాగము: యదుకులకాంభోజి. తాళము: ఆది.

బ్రాహ్మ— నీపై నేను - పాపినై చేసిన - కోపంబుల నందా.
నైపుచు నన్నొక దరిఁ జేర్చి యిఁకఁ గాపాడుము నందా.

నందుఁడు-- నాపాపం బే యీపాటిగ నను - నాపించినదయ్యా
కాపాడుటకుఁ - ఏపాటిమతి - యీపంచముఁడయ్యా

బ్రాహ్మ— భుక్తికిఁ గలదు - శక్తియుఁగలదు - భక్తిఁదెలుపునందా
ముక్తియెట్టు - లవ్యక్తునకొదవుఁ - యుక్తిఁదెలుపునందా.

నందుఁడు— ఒసవుసుక్తి - చిదంబరేశుని - ముదమందుమనయ్యా
ఎదయందెపుడు - నావేంకటాఖ్యానుతుఁ గథనముచేయుమయ్యా

బ్రాహ్మ.— ఇన్ని దినములు నేను కామక్రోధాదులకులోనై నన్నునే నెఱుఁగక మహాగర్వమున నిన్నెన్నియో బాధల పెట్టితి; నన్ను క్షమింపుము. ప్రపంచసుఖంబులకు మించినసుఖము లేదని విఱ్ఱవీగుచు వేఱులోకంబులు లేవని పరమనాస్తికుడనై యుంటి. అట్టినాకు నీవు గురుఁడవై యుపదేష్టవై తరింప జేసితివి.

ఉ॥ శాస్త్రపురాణసంచయము సత్త్వవిహీన మటంచుఁ ద్రోచితిన్
గాత్రము శుద్ధమాయెఁ బొడఁగాంచితి భక్తియ యున్నఁజాలు నన్
సూత్రమె మంత్రమగ్రముగఁ జూచితి నీయుపదేశ మందితిన్
క్షేత్రము లెల్ల యాత్రఁ జని చేరుదు వేగమె తిల్వకానలోన్॥

ఇకనీలోకసుఖంబులు బుద్బుదప్రాయము లనియు, శాశ్వత సుఖంబు స్వర్గలోకసుఖంబే యనియు, అందులకుమార్గము భక్తియే యనియును, ఉపదేశించితివి. మరలనీకిదెనమస్కారములు. నీకిక దాస్యము లేదు. స్వతంత్రుడవైతివి. నీయిష్టానుసారము చిదంబరమునకు బొమ్ము, ఆనటనసభేశుని దర్శింపుము, పొమ్ము. మఱియొకతడవ నిన్ను నేను వేడుకొందును. నందా! నిన్నెఱుగక, నిందించి కష్టపెట్టినందులకేమాత్రమును కినియక క్షమింపవేడెదను.

నందు.— స్వామీ, బాల్యముమొదలు నన్ను పోషించి వృద్ధికిఁ దెచ్చుటయేకాక మీయండనుండఁ బట్టియేగదా నాకీసద్గతి యలవడనాయెను. ఇంతియేకాక తామనునట్లునన్నంత కష్టపెట్టఁబట్టియేగదా నాకుమఱింత భక్తియలవడుటాయె. స్వామి, తామునన్ను క్షమించి యాశీర్వదించి పంపుఁడు. స్వామీ, తాము నన్ను నెంబడింతునంటిరి, చక్కని యోచనయే. అయినను మీవలన, మీయండనెందఱో బీదనాదలును, ఎన్నియోజీవములును బ్రదుకుచున్నవి. వెంటనే వెంబడింతురేని వారును, అవియు నాదరణఁ బాసియల్లాడవలసియుండు. నే నట్లుకాక యొంటరిని, తాము సంసారమం దుండియే భక్తిఁజేసి ముక్తి చెందవచ్చును. లేదా, కొంతకాలమునకుఁ బిదప సన్న్యసింపవచ్చును.

బారిష్ట.— నందా, పోయెదవా? పొమ్ము. నన్నొక్కసారి నిన్ను కౌగిలించికొననిమ్ము. నీవెందున్నను నన్ను మఱువకుము. పొమ్ము. చిదంబరమున స్వామిదర్శనము చేయునపుడు నన్నొకమారు తలచుకొనుము.

[నందుని కౌగిలించుకొనును.]

నందు.— (నమస్కరించి వెళ్లును.)

బ్రాహ్మ.— [నిష్క్రమించును.]

---

శ్రీరస్తు.

# నందుని చరిత్రము.

## చతుర్థాంకము - ప్రథమరంగము.

స్థలము: చిదంబరమున నొకవీథి.

[నందుఁడు పాడుచుఁ బ్రవేశించును.]

రాగము: నారోజ్. తాళము: ఆది.

**నందు.** —

సుందర మగునందనములును - ఇందలి పద్మసరంబులును
చందిరశాలామందిరములును - చంద్రసభేశునిధ్వజ మహాహా॥
నలుదెసలను గోపురములును - పలువిధమణిమండపములును.
చాలగువృక్షపథంబులును - పాలుఁ బొద్విజులగృహంబులును
కంటినిసచ్చిదానందమును - ఉంటిని యోగానందమునఁ
గొంటిని పరమానందమును - వెంటనె బ్రహ్మానందమును.

కనకసభేశుఁడు నన్నుఁ గరుణించెను; నాయొడయుఁడు నాకు సెలవిచ్చి పంపెను. ఇఁక ధన్యుఁడ నైతిని. ఆ పైని యెట్లు నే నీయగ్రహారమును దాటి యాలయమును పిమ్మట సన్నిధిని చేరఁగలనో? ఆపరమేశ్వరు నెట్లు చూడఁగలనో, తరింపఁగలనో యను చింత మాత్రము బాధించుచున్నది. [ఘంటారవము] ఏమి చేయుటకును, ఎటుపోవుటకును దోఁపదు. మాలవా

నీకిచట నేమి పనియని చేరనీయక తఱిమివేసిన, నింత గడిచి వచ్చిన నాకిఁక గతి? ఈశ్వరా! జగదీశ్వరా!

రాగము : మాంజి. తాళము : చాపు.

అరుగనౌనా - అయ్యా - మీకుఁ
ఓరనుండి కొనియాడను పాడను ॥అరుగ॥
కరుణాలవాలుఁడ వౌదువే - స్వామి
పరమచండాలుఁడ నైతినే - నీదు
పరమానందతాండవవేషముఁ జూడ ॥
పంచముఁడై జనియించితి స్వామీ,
కొంచెమైనను చేయనైతినే - పున్నెము
మించివచ్చితి భవసాగరము
ఎంచి సన్నిధికివచ్చితి నే
కరుణాభరణా శరణంటిని నిను ॥అరుగ॥

నీసన్నిధినుండువారెంత మమ్ముచేరనీయక గాని, నీ దర్శనము చేయనీయకగాని యుండినను, మాయంతరంగమున నుండు నీరూపును మాపఁగలరా? నిన్ను స్మరించుట నాపఁగలరా? అదేలనో వారెఱుఁగకున్నారు?—ఏల వారికీవెట్టి? వారికిఁ గాదు—నాకు—కష్టపడిననే ఫలము. సమస్తము కర్మానుసారము. నన్నెటరమ్మనికలలో నాకగపడి, రప్పించుకొనిన వరదాయకుఁడు, కరుణాలవాలుఁడు, కడకు చేవిడుచునా? ఊఁహూఁ-విడువఁడు. నమ్మి చెడినవారు లేరు. లీలామానుష విగ్రహుఁడు ఏలీలఁ గావించునో? ఇంక ను వేచెద. ఆతనినే భజించుచుండెద. [పాడును]

రాగము : ధన్యాసి. తాళము: ఆది.

కనకసభాపతి దర్శన మొకపరి - కనిన పాపము లీగున్ ‖
సనకసనందన - మునులు నుతించెడి
దినకరకోటితేజోమయుఁడౌ నా| కనక|
కీర్తనలను వినఁగల్గు సామీప్యము
పఠనముఁ జేసినఁ గల్గు సాలోక్యము.
మననముఁ జేసినఁ గల్గు సారూప్యము
అన్నిట దేహికిఁ గల్గు సాయుజ్యము| కనక|
పెకె పెరయోచన జ్జేయుట యెల్ల
పరగతిఁ జెందునుపాయము కల్ల
వర వేంకటాఖ్యుని మన ముల్లసిల్లఁ
గరుణాకరుఁ డనుచును మీ కెల్ల| కనక‖

(యవనికపడును.)

## చతుర్థాంకము - ద్వితీయరంగము.

స్థలము : చిదంబరము ఊరిబయట.

శైలమ్మ, కామాక్షమ్మ ప్రవేశింతురు.

శైలమ్మ.— ఎవరావొస్తున్నది, కామాక్షమ్మగారా?

కామా.— శైలమ్మగారా ఆ అడిగేది?

శైల.— ఔను.

కామా.— ఎక్కడికి యీవేళ యింత పొద్దున్నే బయలుదేరి [నారు.

శైల.— స్నానానికి.

కామా.— ఏమి విశేషము?

శైల. మావారేమో పనున్నాది. ఎక్కడికో వెళ్లవలెనంటేను.

కామా. చలివేళ, మీరిప్పుడే లేవడం, స్నానానికివెళ్లడం ఆశ్చర్యంగా ఉంది.

శైల.— సరేగాని, మీకావేరికి ఒళ్లెట్లున్నది?

కామా.— ఉండడ మేమి? (నిట్టూర్పు) నాల్గురోజులుగా వేసిన చేయి తీయుట లేదు. మనలోకమే లేదు.

శైల.— అయితే అదేం రోగమమ్మా. అనాకొనా లేనిరోగం. పాపం పిల్లదాని కెక్కణ్ణుంచొచ్చిందో?

కామ.— ఎక్కణ్ణుంచోనా, దానిప్రాణాల కున్నూరు మని మేన

మామగాడు చిక్కినాడు. నాల్గుడబ్బులు వస్తుందిగదా యని 80 యేండ్లముశలివానికిచ్చాడు. మేమంతా వొద్దొద్దోనని మొత్తుకొన్నావినలేదు. ఊం—దానిరాత యెవరు తప్పింపగలరు ?

[అని గేడ్చును.

తైల.— ఏడవకండి. ఏడవకండి. పాపం. గ్రహచారాలన్నీ మనకు మనుష్యులకుగాక రాళ్ల కొస్తాయా. పెద్దవాళ్లు మీకు తెలియనిదిలేదు.

కామ.— మరేంలేదు. అది యెసాఖ్యం యెరగదు. పాపం యెట్లయినా ప్రాణాలతో బ్రదికిబట్టకడితేచాలును.

[శేషమ్మ మీనాక్షమ్మ ప్రవేశింతురు.

శేష.— అదేమే. మీనాక్షీ. రాత్రి కనకవల్లిని మొగుడట్లా చావతిన్నినాడు. వాడిపోంగుకుంగా !

మీనా.— వాణ్ణే నువ్వేమెరుగుదువు. సిరుడుశ్రావణ మంగళ్వారంనాడు ఎందుకో కోపమొచ్చి ప్రక్కనున్నదుడ్డుకఱ్ఱదీసి చావమొత్తేటప్పటికి చేతిగాజులన్నీ విఱిగి పూజచేస్తున్న అమ్మవారిమీద పడిపోయిందే.

[గౌరమ్మ ప్రవేశించును.

గౌర.— మరితిన్నరూ దానిచేతలకు.

శేష.— దానిచేత లేమిటే ?

గౌర.— చేతలా? వాడు ఇల్లువాకిలొల్లక అట్టేదేబరిస్తుంటే అన్నిటికి ఓరుస్తుండేదే చేతలు.

(సక్కుబాయి ప్రవేశించును)

సుబ్బ.— పరిసరి. దానిగుణాలు మీకు తెలియవు గాని, అది మాత్రం సామాన్యురాలా? మొన్న అస్తమానమప్పుడు చిత్రకూటం వెళ్లిండి ఆచార్లవాళ్లరంగడితో మాట్లాడుతుంటే మొగుడెక్కణ్ణుండో వస్తూ అది చూచాడట. దానిపని బాగున్నదా? మగవాడె ట్లున్నా ఆ తేపణ లేదు. అవతవాళ్లమాత్రం తిన్నగా నుండవల్నుండే.

సోమి.— అదిగాదే, పాపం సుందరిని అత్తగారెంత కోడం త్రికం కట్టి వేపుకొని తింటున్నదే. రోజూ దాని మొగుడు దేవాలయంనుండి యింటికి వచ్చేటప్పటికి లేనిపోనివి నాల్గు చెప్పి తన్నిస్తున్నది. దీనికేమి చేటుకాలమే. అదట్లుండ నియ్యండి. నేను అత్తగారు లేకున్నా ఆడబిడ్డవల్ల పడ్డబాధవుందే. అబ్బబ్బ యమబాధ యిక అక్కర్లేదు. నాకు మంచి కాల ముండి నిరుడు అమ్మవారుపోశి దైవం కడుపు చల్లగా ఇప్పటి కాచెంగాళమ్మకు ఆదివారమూ దివారం అంబలిపోయిస్తున్నా. ఇక యెన్నడైనా ఆడబిడ్డ నని వస్తారేమో నని, ఆ ఆవిడవెళ్లింది మొదలు, కొంచెము మనుష్యులలో కలిశి పట్టెడుమెతుకులు తింటున్నాను.

శేష.— పిండిబొమ్మనుచేసి పీటమీదపొడితే ఆడబిడ్డతనానికి అదిరదిరి పడ్డదట.

గార.— ఇదుగో నమ్మో, నే నన్నమాట లెక్కడా వాడవద్దు. ఆమె చెవ్వులో పడితేనా ఇక చంపివేస్తుంది.

శేష.— సరేలే, ఇదాపని. ఇంటింటా మట్టిపోయ్యే. గార్రి, ఏమిటిదే మెడలోన? నానలుకొన్నావా యేమిటి?

ఒకరిద్దఱు — ఎక్కడ్డే, ఎక్కడ్డే?

[అని చూతురు.

సక్కు.— దానికేమిలెండి. ఇప్పటికి యింటికి పెద్దదైంది. మగడికి అభిమానం. అత్తగారూ ఆడబిడ్డపోగానే మగడు ఏటా ఒకసొమ్ము చేయిస్తుంటాడు.

గార.— మీ కేంచెప్పేది. కాపురానికి వచ్చినదేండ్లైనవి. ఒక సొమ్ముగాని నూలుచీరగాని తుదకు రవికగాని మొరగను. ఇప్పటికెందో వెక్కిరించినట్టు ఒకటొస్తే మీరు పరిహాసం చేస్తారు. కనకవల్లిని చూడండి. తల మొదలు కాళ్లవఱకును ఎన్నిజతలున్నవో. దాని మగనికి దానిమీద అమితానురాగం. ఇచ్చిపెట్టు కొన్నది.

మీనా.— అదిగాదే. నీకూతురుకిని జ్ఞానమ్మకొడుకు కిస్తారట్నే చెప్పావుకావు.

సక్కు.— ఏమి. జ్ఞానమ్మ కొడుక్కా? సొమ్ము లేంపెడతారు?

మీనా.— సొమ్ములేమిటి. సొమ్ములును గిమ్ములును వారికేముంది గృష్టామి?

శేష.— ఏమీ. పెండ్లంటే తుదకు నూరువరహాలుసొమ్ములన్నా లేకుండానా?

మీనా.— వరహాలుకావు. నూరుదమ్మిడీలు చెప్పు.

సరస్వ.— ఏమే, నిజమేనా?

మీనా.— ఇదిగో నే నొకటంటా విను. సొమ్ములెందుకు, గిమ్ములెందుకు? ఆలుమొగుడు తిన్నగా ఉంటే అదే చాలు. బుద్ధివస్తే సంపాదించి వాడే పెడుతాడు. ఇప్పుడది కావలె. ఇది కావలెనంటే. వాళ్లు వియ్యంకులకు సమానంగా జరుపుకోవలెనని, ఉండేదికాస్తా అమ్ముకోవడం, వెనకటికి భోజనానికిగాని కొడుకు చదువుకుగాని లేక అల్లాడి ఆకులు మేయడం. పిల్లపెద్దదై యింటికి వచ్చేటప్పటికి యేమీలేక, అదివచ్చిన వేళ- ఇదివచ్చిన వేళ, అని దాని ఉసురుపోసుకోవడం ఏం బాగుంది. నాకేగనక కూతురుంటే ఊరికే ఒక బ్రహ్మచారిని పిలుచుకొని వచ్చి కట్టివేతును.

సరస్వ.— నీమాటలన్నీ నిజమేనమ్మా. తిన్నప్పుడంతాలో అప్పయ్యదీక్షితులు అల్లుడిగతి యేమైంది. ఇప్పటికి కూటికి లేదు. 10, 20 వెలిస్తేనే గాని ప్రయోజనం చేసికొనని అంటున్నాడు. గొప్పవారింటి పిల్లగదా అని, మగపిల్లవాడులేడు గదా అని ఆస్తంతామనకొస్తుందని, ఉండేదికాస్తా పూసాపుస్త్రాలంతా అమ్ముకొని యిప్పటికి జోలె కట్టుకొనేగతిపట్టినది మూర్ఖంచేత పిల్లనింట్లోనే పెట్టుకోవలెననే బుద్ధివారికిని అయిందే.

గార.— ఇదిగో, చాలాపొద్దయింది మాటలలోనే. సూర్యోదయానికంతా చేరవలెనన్నారు మాయింటాయన.

తైల.— మరిమాయింటాయనా ఆమాటే అన్నారు.

శేష.— మాయింటాయనా ఆమాటే అన్నారు.

సక్కు.— ఏమిటివిశేషం ?

మీనా.— ఎవడోనందుడట. మాలవాడట. వాడు మహాభక్తుడట. వానిని బ్రాహ్మణులు గుడికిగాని తుదకు అగ్రహారముతట్టుగాని రానీరు గదా. అందుచేత వా డేడుస్తుంటే, దేవుడు కలలో మాయింటాయనతోపొద్దున్నే పూర్ణకుంభాలతో మేళతాళాలతో వేదపారాయణాలతో వానిని ఎదురేగి పిలుచుకొని రావలసింది దని అన్నాడట, అంటున్నాను.

శేష.— మాయింటాయనా ఆమాటే అన్నారు.

గౌరి.— మావారుగూడ అలాగే చెప్పిరి.

కామా.— ఏంకాలమే. మాలవాడు ఊళ్లోకిరావడం. అందులో అగ్రహారం. మరి దేవాలయానికి వెళ్లడం, బ్రాహ్మ లెదురు వెళ్లడం. అంతాకలిముదురుతున్నది. పీడ. మనంవాళ్లను చూస్తేనేపాపం. పేరుచెపితేనే ప్రాయశ్చిత్తం చేసుకోవలె.

మీనా.— అమ్మా. పెద్దవాళ్లట్లా అనబోకండి. మనకంతా తెలివివచ్చేందుకే కదా, దేవుడురాత్రి కలలో యిట్లా చెప్పడం? మాలమంగలి అంతామనంగా తెచ్చిపెట్టుకొన్నదేగదా ! మాలవాడేనని దేవుడు వాణ్ణి పుట్టించకగాని, ఇప్పుడు గుడిలోకి పిలుచుకోరావద్దని

గాని అన్నాడా? అట్లనకండి. వాడు మహాగొప్ప వాడట.

కామా.— సరినరి. మీకేం చెడిపొయ్యేకాలమే? ఇట్లా సంకర మౌతారు. మీకంతా కొంచెం చదువు రాబట్టి యిట్టి విపరీతపుబుద్ధులు పుడుతున్నాయి, చాలు మీసహవాసం.

శేష.— అమ్మా. మనమే గొప్ప, మనకే దేవుడు, మన కాయిష్యం, మన కారోగ్యం. అన్నీ మనకే నంటే ఇకవారి గతి? తెలివిగలమనము తక్కువగా ఉండేవాళ్లను వృద్ధిలోకి తెస్తే అదిమహా పుణ్యమను కోండి. ఇంతకన్నా విశేషంలేదు.

కామా.— పుణ్యమో గిణ్యమో. చాలు నిలుపండి, మీసహవాసం. అంతా మాలమయం చేస్తున్నారు. నే వెళ్లి పోతా.

[నిష్క్రమించును.

తక్కినవారు. సరేగాని, గట్టుకొచ్చినాము. ఇక వేగరం వెళదాం రండి.

[అందఱు నిష్క్రమింతురు.

శ్రీ

# నందునిచరిత్రము.

## పంచమాంకము.

స్థలము: చిదంబరదేవాలయము.

[బ్రాహ్మణులు మంత్రపుష్పము పఠింతురు. వాద్యములు, కర్పూరహారతిమున్నగునవి జరుగును. కడపట జ్యోతి యగపడును. నందుఁ డందు ప్రవేశించును, మరల క్షణమునకు నందుఁడు విభూతి రుద్రాక్షమాలాధరుఁడై ప్రవేశించును. బ్రాహ్మణులకందఱకును నమస్కరించును]

నంద.— అయ్యలారా, అందఱకు నమస్కారములు. మీకొక్కవిషయము దెలుపఁగోరితిని. అది మీకందఱకును తెలియనివిషయము కాదు, గాని విపరీతముగాఁ దోఁచవలదు. జగన్నాథుఁడగు పరమేశ్వరుని పరమాణు స్వరూపుల మగు మనలో నొకరెక్కువయు నొకరు తక్కువయు లేదు. అతనికి జాతిమతభేదములు లేవు. అతనికి క్రోధమాత్సర్యంబులు లేవు. కర్మ ననుసరించి పుట్టుకలో నెచ్చుతక్కువ లుండినను, కాలదేశవర్తమానంబుల ననుసరించి కొన్ని వ్యవస్థలు

కొంతవఱకుఁ డవలసిన దావశ్యకమైనను, సోదరభావమున నూతఁబడినవాని కూతనిచ్చి కాపాడవలయును, విడువరాదు. విరాట్స్వరూపునకు, పరమాణుస్వరూపుల మగు మన కట్టి విపరీతభేదము ఉండనగునా? ఉండిన నతనికపచారము గలిగించినట్లుగాదా? సర్వభూతములను తమవలెనే పాటించి, యహింసామనస్కులై యుంటయే సకలధర్మములలోను మేలైనది. ఎవరెన్నిపదముల నుండినను, ఎన్నిదారులంబోయినను, తుదకు చేరవలసినదాతనినేగదా? అదియే పరమానందము, యోగానందము, విద్యానందము, సచ్చిదానందము, బ్రహ్మానందము. ఆయానందమే యీశ్వర స్వరూపము. ఇదియే మనమందఱము మనసునందు దృఢముగానుంచుకొనవలసిన శ్రుతి. ఇఁక నేజెప్పవలసిన దేదియు లేదు. నన్ను పరమేశ్వరుఁడనుగ్రహించెను. కొన్ని దినములు తాపసవృత్తినుండి తుద కతని కలిసికొనవలసిన యాజ్ఞయాయెను. ఇక నేను తపమునకు వెళ్లెదను. మీకందఱకు నమస్కారములు.

ఉ. ఒక్కఁడె లోకరక్షకుఁడు నొక్కఁడె దైవము నెందుఁజూచినన్
మిక్కుటమైన రూపముల కింటికి నంటికి సూత్రధారియై
తక్కి సమస్తలోకములఁ దాండవమాడుచు నున్నవాఁడు తా
నొక్కఁడెగాక యీశ్వరుఁ డిఁకొక్కఁడు కావఁగ లేఁడు లోకులన్.

చ. వెలయఁగఁ జావుఁ బుట్టుఁ గల వేల్పులఁ గొల్చిన సౌఖ్యలేశముం
గలుగదు నిప్పు డిందులకుఁగా ననుమానము లేదు పుట్టుచా
వులు మఱి లేని సాంబుని శివుణ్ భజియించినవారు ధన్యులై
సలలితమైన యాపగవసౌఖ్యము నొందుచునుందు రిప్పుడే.

(నమస్కరించి వెళ్లును.)

మంగళమ్ - మంగళమ్ - మంగళమ్.

చెన్నపురి, 'శ్రీరామ' ప్రెస్సున ముద్రితము:— 192౨.